సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
హైదరాబాద్
గురువారం, 26.02.2026
www.mudranews.in | @mudranews
సంపుటి:13 సంచిక: 126
పేజీలు: 12 వెల: రూ. 5

## పదవీకాలం పొడిగింపు

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా 2028, ఫిబ్రవరి 25 వరకు కొనసాగనున్న శ్రీనివాస్ రెడ్డి**



- జర్నలిస్టుల సంక్షేమానికి గుర్తింపుగా ప్రభుత్వ నిర్ణయం
- అక్రిడిటేషన్లు, హౌసింగ్, హెల్త్ పథకాలపై కొనసాగనున్న దృష్టి
- మీడియా రంగంలో అనుభవానికి గౌరవంగా కీలక నిర్ణయం
- శ్రీనివాసరెడ్డికి అభినందనలు వెల్లువ

03

## తెలంగాణలో హత్యారాజకీయాలు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



- రెండునెలల పసిగుడ్డునూ చంపేశారు
- కుమ్మెర జాతర ఘటనకు సమాజమే తలదించుకోవాలి
- కులంపేరుతో ధూషించిన మానవ మృగాలను శిక్షించాలి

03

# గ్రేటర్ పైనే ఫోకస్

- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధితో కొత్త ఆకర్షణ
- రూ.4 వేల కోట్ల ప్రాజెక్టులతో రూపురేఖలు మార్పు
- ఎన్నికల నాటికి కొత్త హైదరాబాద్ చూపించాలన్న లక్ష్యం


## గ్రేటర్ అభివృద్ధికి భారీ బ్లూప్రింట్ సిద్ధం చేసిన ప్రభుత్వం

- మెరుగైన రహదారులు, నీటి సరఫరాతో ప్రమాణాలు పెంపు
- సీఆర్ఎంపీ రెండో దశతో గుంతలేని రోడ్లకు శ్రీకారం
- మంజీరా, ఉస్మాన్‌సాగర్ ప్రాజెక్టులతో సమస్యలకు చెక్
- కోకాపేట రిజర్వాయర్‌తో పశ్చిమ హైదరాబాద్‌కు ఊపిరి
- హెచ్ఎండీఏ విస్తరణతో ప్లాన్డ్ డెవలప్‌మెంట్‌కు మార్గం
- సమగ్ర ప్రణాళికలతో ఆధునిక మహానగరంగా హైదరాబాద్
- బడ్జెట్ లో పెద్ద పద్దు

**ముద్ర, తెలంగాణ బ్యూరో:**
మూడు కార్పొరేషన్లు.. 300 వార్డులతో ఏర్పాటయ్యే మహా నగరంపై రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరాభివృద్ధికి భారీ ప్రణాళికలు వేస్తోంది. ఇప్పటికే కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది. రాష్ట్రంలో కొన్ని హామీల అమలుతో పాటు ఇప్పుడు హైదరాబాద్ నగర అభివృద్ధిపై సీఎం ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ రెడ్డి.. తాజాగా హైదరాబాద్ మహానగరంలో ఉన్న మూసీ నది పరీవాహక ప్రాంతాన్ని పర్యాటకులను ఆకర్షించే విధంగా చేయాలని డిసైడ్ అయ్యారు. తొలి ప్రాధాన్యతగా మూసీ నది పరీవాహక ప్రాంతాన్ని ఉపాధి, ఆర్థికాభివృద్ధి మండలంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మూసీ వెంట బ్రిడ్జిలు, కమర్షియల్, షాపింగ్ కాంప్లెక్సులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు, హాకర్ జోన్లు, పాత్‌వేలను ప్రభుత్వ, ప్రైవేటు పార్ట్నర్ షిప్ విధానంలో నిర్మించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను కోరారు.

**ఎన్నికల నాటికి కొత్తగా..**
రానున్న గ్రేటర్ ఎన్నికల నాటికి హైదరాబాద్ ను కొత్తగా చూపించాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. పలు కీలక ప్రాజెక్టులను పూర్తి చేసి.. వాటిని చూపించుకుని రాబోయే రోజుల్లో హైదరాబాద్ ఎలా ఉంటుందనే కోణంలో ఓట్లు అడుగాలని ప్లాన్ చేస్తున్నారు. ఇద్దరు మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు ఇచ్చినా.. సీఎం మాత్రం నిత్యం పర్యవేక్షణ చేస్తూనే ఉన్నారు.

**మారనున్న స్వరూపం**
తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని సమగ్రంగా మార్చే కీలక నిర్ణయాలు తీసుకుంది. పలు విభాగాల్లో భారీ ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.4 వేల మిగతా 02లో






## ఆర్టీసీలో సమ్మె సైరన్..?

**మార్చి 13లోపు డిమాండ్లు పరిష్కరించాలి**

10

- లేదంటే, మార్చి 18 తర్వాత సమ్మె
- ప్రభుత్వానికి ఆర్టీసీ జేఏసీ అల్టీమేటం

*ఆర్టీసీలో మరోసారి సమ్మె మేఘాలు కమ్ముకుంటున్నాయి. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్మిక సంఘాలు ఆందోళనలకు సిద్ధమయ్యాయి. మార్చి 13లోపు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె నోటీసు ఇచ్చి, మార్చి 18 తర్వాత నిరవధిక సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ ప్రభుత్వానికి అల్టీమేటం జారీ చేసింది. దీంతో లక్షలాది మంది ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం కనిపిస్తోంది.*

-ముద్ర, తెలంగాణ బ్యూరో

## ఏడంతస్థుల నిర్మాణానికి తాళం


**నోటీసులు పట్టించుకోని యజమాని**

'ముద్ర' సగకు అక్రమ కట్టడం సీజ్

- చివరికి అధికారుల కఠిన చర్యలు
- 10 నెలలుగా సాగిన అక్రమ నిర్మాణానికి బ్రేక్ వేసిన మున్సిపల్ అధికారులు
- స్థానికుల ఫిర్యాదులు, మీడియా ఒత్తిడి
- చర్యలకు దారితీసిన పరిణామం

ఇజ్జత్‌నగర్‌లో అక్రమ నిర్మాణంపై సీజ్ ఫ్లెక్సీ

పరారీలో నిర్మాణ యజమాని



**ముద్ర, శేరిలింగంపల్లి:**
హైదరాబాద్ మాదాపూర్‌లోని హైటెక్స్ కు సమీపంలోని ఇజ్జత్ నగర్ లో అక్రమంగా నిర్మిస్తున్న ఏడంతస్థుల భవనాన్ని మున్సిపల్ అధికారులు ఎట్టకేలకు బుధవారం సీజ్ చేశారు. ఏడాదిగా స్థానికులు పోరాడుతున్న పోరాటంతో పాటు 'ముద్ర' పోరాటానికి ఫలితం దక్కింది. ఇజ్జత్ నగర్ లో ఆకుపచ్చ పరదాలు కట్టి ఏడు శ్లాబులు పూర్తి చేసి ఎనిమిదో శ్లాబ్ పనులు కొనసాగిస్తున్న యజమానికి మాదాపూర్ మున్సిపల్ అధికారులు బుధవారం నోటీసులు అందచేశారు. అయినా పనులు నిలపకపోవడంతో సీజ్ నిబంధనలు కనిపించే విధంగా ప్రింట్ చేసిన ఫ్లెక్సీని నిర్మాణంలో ఉన్న మిగతా 02లో

## అక్షరధామంలో ఆరని ఆవేదన

**బాసర ట్రిపుల్ ఐటీలో మృత్యు ఘోష**

- ఏటా తప్పని మరణాలు
- బాసరలో వికసించకముందే విద్యాకుసుమాలు!
- విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలుస్తుంటే
- చర్యలు మాత్రం కాగితాలకే పరిమితం
- హామీల వర్షం కురిసినా
- సమస్యలపై ప్రభుత్వాల నిర్లక్ష్యం కొనసాగుతూనే

03




-ముద్ర ప్రతినిధి, నిర్మల్

## మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తెలంగాణ

**అడోబ్ సీఈవోతో రేవంత్ రెడ్డి**

సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలకు రూపకల్పన

10



## పింఛన్లు డబుల్.. మహిళలకు ₹2500

**బడ్జెట్‌లో కీలక నిర్ణయం!**

- తెలంగాణలో సంక్షేమానికి బూస్ట్ పెన్షన్ పెంపు, మహిళలకు నెలసరి సాయం
- బడ్జెట్‌కు ముందు గుడ్ న్యూస్
- వృద్ధులకు ₹4వేలు, మహిళలకు ₹2500?
- ఆరు గ్యారెంటీల అమలుపై వేగం
- కీలక హామీలకు బడ్జెట్‌లో నిధులు
- రాష్ట్ర ఖజానాపై భారమా..? ప్రజలకు లాభమా..? సీఎం సమగ్ర సమీక్ష



**ముద్ర, తెలంగాణ బ్యూరో:**
పింఛన్ల పెంపు, మహిళలకు రూ.2500 ఇచ్చేందుకు తెలంగాణ సర్కార్ చర్యలు చేపట్టింది. వచ్చే నెల 20న అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో ఈ రెండు హామీలను అమలు చేసే దిశగా కసరత్తు ముమ్మరం చేసింది. ఈ రెండు పథకాల అమలుకు సంబంధించి అదనపు భారంపై సంబంధిత అధికారులు ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి నివేదికలు అందించారు. దీంతో ఈ బడ్జెట్‌లోనే పింఛన్ల పెంపు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయంపై ప్రకటన ఉండే అవకాశం ఉందని అధికార వర్గాలు, అధికార పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు.. ఆసరా పెన్షన్లలో భాగంగా పింఛన్లను వృద్ధులకు రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ తెలిపింది. అయితే ఇప్పటి మిగతా 02లో

## తెలంగాణలో అరెస్టుల పర్వం

**కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను దోషులుగా చూస్తోంది
- కౌశిక్ రెడ్డిపై పోలీసుల నిరాధార ఆరోపణలు
- ఈ కేసును సీఐడీకి ఎందుకు ఇస్తున్నారు..?
- బాల్క సుమన్‌ను ఎందుకు కస్టడీ కోరుతున్నారు..?

09

## నిర్వాసితులకు గేటెడ్ కమ్యూనిటీల్లో ప్లాట్లు



- మూసీ సుందరీకరణ పనుల కోసం ఏర్పాట్లు
- నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ
- వద్దనుకుంటే గేటెడ్ కమ్యూనిటీల్లో ప్లాట్లు

02

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఫిక్స్

**పట్టణ పేదలకు గుడ్ న్యూస్**

- హైదరాబాద్‌లో ఇళ్లకల నెరవేర్చే దిశగా ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇళ్లకు భారీ స్పందన.. 12 లక్షల దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది
- ఉగాదికల్లా పత్రాలు.. అర్హుల ఎంపికకు అధికారుల కసరత్తు
- మురికివాడల్లో మోడల్ కాలనీలు.. పేదలకు బహుళ అంతస్తుల గృహాలు
- సొంత స్థలం ఉన్నా ఇల్లు కట్టలేనివారికి ప్రభుత్వం అండ
- ఇందిరమ్మ ఇళ్లు +డబుల్ బెడ్ రూం.. 28 వేల మందికి అదనపు లాభం
- 3 లక్షల ఇళ్ల మంజూరు.. లక్ష ఇళ్లు పూర్తి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు
- పేదల గృహ కలకు బలమైన అడుగు.. తెలంగాణలో వేగంగా అమలు అవుతున్న పథకం

09





## కాళేశ్వరంపై విచారణ వాయిదా

**పీసీ ఘోష్ నివేదిక రద్దు పిటీషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు**

10

- కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ చట్టం ప్రకారం ఘోష్ నివేదిక చెల్లదు
- హైకోర్టును నివేదించిన హరీశ్ రావు తరపు న్యాయవాది





సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
గురువారం 26.02.2026
www.mudranews.in | @mudranews



## దేశంలో టాప్ 1 లీడర్



**నరేంద్ర మోదీ**

భారత ప్రధానిగా దేశ రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అభివృద్ధి, విదేశాంగ విధానాల్లో తనదైన ముద్ర వేశారు.

# గ్రేటర్ పైనే ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న ఈ పనులతో నగర రూపురేఖలు మారనున్నాయి.

**రహదారుల కొత్త దశ**

హైదరాబాద్‌లో ప్రధాన రహదారుల సంరక్షణకు కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్ (CRMP) రెండో దశను అమలు చేయనున్నారు. రూ.3,145 కోట్లతో 1,142 కిలోమీటర్ల మేర ప్రధాన మార్గాలను ఐదేళ్ల పాటు అభివృద్ధి చేస్తారు. దెబ్బతిన్న రోడ్లను పూర్తిగా తొలగించి కొత్తగా బీటీ, సీసీ రహదారులు వేయడం, గుంతలు లేని సాఫ్ట్ డ్రైవింగ్ అనుభూతి కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ట్రాఫిక్ ఒత్తిడి ఎక్కువగా ఉండే కారిడార్లపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ అమలు తర్వాత ప్రయాణ సమయం తగ్గి, ఇంధన వినియోగం కూడా తగ్గే అవకాశం ఉంది.

**మంజీరా నీటి మార్గానికి పటిష్ఠ పునాది**

1960–80 దశకాల్లో వేసిన పాత పైపులైన్లు దెబ్బతినడంతో నీటి సరఫరాలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఇప్పుడు రూ.772 కోట్లతో 1,500 మిల్లీమీటర్ల వ్యాసం గల మైల్డ్ స్టీల్ పైపులైన్ వేయనున్నారు. కలబ్‌గూర్ నుంచి హైదర్‌నగర్ వరకు ఈ లైన్ ద్వారా రోజుకు 45 ఎంజీడీల మంజీరా నీటిని పంపింగ్ చేస్తారు. పాత పైపుల వల్ల లీకేజీలు, ఒత్తిడి తగ్గడం వంటి సమస్యలు ఉండేవి. కొత్త లైన్ వల్ల నీటి నష్టం తగ్గి, సరఫరా స్థిరంగా ఉంటుంది. భవిష్యత్ జనాభా పెరుగుదలను ప్రాజెక్ట్ రూపొందించారు.

**ఉస్మాన్‌సాగర్ మార్గం పునరుద్ధరణ**

నగర తాగునీటిలో కీలక భాగస్వామ్యంగా ఉన్న ఉస్మాన్‌సాగర్ నుంచి ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్ల వరకు 1920లో నిర్మించిన కాండ్యూట్ ప్రస్తుతం బలహీనంగా మారింది. రూ. 280 కోట్లతో 16 కిలోమీటర్ల మేర కొత్త పైపులైన్ ఏర్పాటు చేస్తారు. గ్రావిటీ ఆధారంగా రోజుకు 25 ఎంజీడీల నీరు తరలించే సామర్థ్యం ఉన్నా, లీకేజీల కారణంగా ఇప్పుడు 19 ఎంజీడీలకే పరిమితమైంది. కొత్త వ్యవస్థతో నీటి నష్టం తగ్గి పూర్తి సామర్థ్యంతో సరఫరా జరిగేలా చేస్తారు.

**కోకాపేటలో భారీ రిజర్వాయర్**

కోకాపేట నియోపొలిస్ ప్రాంతంలో భారీ రిజర్వాయర్ నిర్మాణానికి రెండు ఎకరాల భూమి కేటాయించారు. ఇది నగర పశ్చిమ భాగంలో వేగంగా పెరుగుతున్న నివాస సముదాయాలకు కీలక వనరుగా మారనుంది. భవిష్యత్ పట్టణ విస్తరణను దృష్టిలో పెట్టుకుని నిల్వ సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నంగా ఈ రిజర్వాయర్ పనిచేస్తుంది. దీనితో నీటి ఒత్తిడి సమస్యలు తగ్గే అవకాశం ఉంది.

**హెచ్‌ఎండీఏ విస్తరణ, జంతు సంరక్షణలో ఆధునికత**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (HMDA) పరిధిలోకి నవాబ్‌పేట, మోమిన్‌పేట మండలాల్లోని నాలుగు గ్రామాలను చేర్చాలని నిర్ణయించారు. దీనివల్ల ఆ ప్రాంతాల్లో ప్లాన్డ్ డెవలప్‌మెంట్‌కు మార్గం సుగమం అవుతుంది. రోడ్లు, నీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు వేగంగా చేరే అవకాశం ఉంది. అలాగే గోపన్‌పల్లిలో అత్యాధునిక జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. జీహెచ్‌ఎంసీ స్థలం అందిస్తే, రాంకీ ఫౌండేషన్ నిర్మాణ బాధ్యతలు తీసుకుంటుంది. ఆల్ ఫర్ యానిమల్స్ ఫౌండేషన్ నిర్వహణ చూస్తుంది. వీధి కుక్కలు, గాయపడిన జంతువులకు చికిత్స, సంరక్షణ అందించే విధంగా కేంద్రం రూపుదిద్దుకుంటుంది.

**హైదరాబాద్ ఎలా మారనుంది?**

ఈ నిర్ణయాల వల్ల హైదరాబాద్ మౌలిక వసతుల పరంగా మరింత బలపడుతుంది. మెరుగైన రహదారులు, నిరంతర తాగునీరు, విస్తరించిన పట్టణ పరిపాలన, జంతు సంక్షేమంపై దృష్టి అన్నీ కలిపి నగర జీవన ప్రమాణాలను పెంచనున్నాయి. పట్టణ వృద్ధికి ముందస్తు ప్రణాళికలు అమలు చేయడం ద్వారా హైదరాబాద్ వచ్చే దశాబ్దాల్లో మరింత ఆధునిక, సుస్థిర మహానగరంగా రూపాంతరం చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి.





# పింఛన్లు డబుల్.. మహిళలకు ₹2500

(మొదటి పేజీ తరువాయి)

వరకు మాత్రం ఈ హామీ అమలు కాలేదు. తాజాగా ప్రస్తుతం రూ.2 వేలు ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్లను రూ.4 వేలకు, దివ్యాంగుల పెన్షన్లకు రూ.6 వేలకు పెంచితే.. ఇప్పుడు అయ్యే ఖర్చు కంటే రాష్ట్ర ఖజానాపై ఎంత అదనపు ఖర్చు అవుతుందనే దానిపై సీఎం సమగ్ర నివేదికను తెప్పించుకున్నారు. కాగా ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 42.7 లక్షల మంది లబ్ధిదారులు చేయూత పథకం కింద నెలనెలా పెన్షన్ పొందుతున్నారు. వీరిలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులు, సంప్రదాయ హస్తకళల్లో నిమగ్నమైన వారు ఉన్నారు. అయితే పెన్షన్ల పెంపు, మహిళలకు రూ. 2,500 పంపిణీపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో చర్చించాలని భావిస్తున్న సీఎం... ఆ నివేదికకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతున్నది. మరోవైపు.. మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో 18 ఏళ్లు దాటి అర్హులైన మహిళలు అందరికీ ప్రతీ నెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా బడ్జెట్ సమావేశాలకు ముందు కేబినెట్ భేటీలో ఆయా పథకాల అమలుపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు పథకాలతోపాటు విద్యార్థులకు ఫ్రీ ల్యాప్ టాప్‌లు అందించే పథకంపైనా రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంటుందని సమాచారం. ఇలా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మిగిలిన వాటిని అమలు చేయడంపై రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించినా.. రాష్ట్ర ఖజానాలో డబ్బు లేకపోవడంతోనే జాప్యం జరుగుతోందని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు.

# నిర్వాసితులకు గేటెడ్ కమ్యూనిటీల్లో ఫ్లాట్లు



**ముద్ర, తెలంగాణ బ్యూరో:**

మూసీ సుందరీకరణ పనుల్లో భాగంగా నిర్వాసితులుగా మారుతున్న నార్సింగి మధు పార్కు రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. రెండు రకాలుగా వారికి ఫ్యాకేజీ ఆఫర్ చేస్తున్నట్లు తెలిసింది. భారీ మొత్తంలో డబ్బులు లేదా గేటెడ్ కమ్యూనిటీల్లో ఫ్లాట్లు ఇవ్వాలని భావిస్తున్నారట.

ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే. మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా 3200 ఎకరాలు సేకరించనున్నట్లు గెజిట్ నోటిఫికేషన్‌లో సర్కార్ పేర్కొంది. 10 వేల నిర్మాణాలు ప్రభావితం అవుతాయని తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా.. నార్సింగి పరిధిలోని మధు పార్కు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌వాసులు ఇళ్లు ఖాళీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో వారికి మెరుగైన ప్యాకేజీ ఇచ్చేందుకు సర్కార్ రెడీ అయింది. అపార్ట్‌మెంట్ మొత్తాన్ని సేకరిస్తుండటంతో రెండు విధాలా వారికి పునరావాసం కల్పించేందుకు జిల్లా ఇంచార్జ్ మంత్రులు ఆలోచించినట్లు తెలిసింది.

తమ ఆలోచనలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన మరికొన్ని సూచనలు ఇచ్చారట. మధు పార్కు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌లో మొత్తం 420 ఫ్లాట్లు ఉన్నట్లు తేలింది. వారిలో డబుల్ బెడ్ రూం ఫ్లాట్ యజమానులకు రూ. 60 లక్షల నుంచి రూ.70 లక్షల ప్యాకేజీ, ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ యజమానులకు రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల వరకూ ప్యాకేజీ ఇచ్చే ఛాన్స్ ఉందట. ఈ డబ్బులు తీసుకోని పక్షంలో 11 గేటెడ్ కమ్యూనిటీల్లో నచ్చినచోట ఫ్లాట్లను ఇప్పించనున్నట్లు తెలిసింది.

నార్సింగి పరిధి టిప్పుఖాన్ బ్రిడ్జి సమీపంలోని మధు పార్కు రిడ్జ్ అపార్ట్‌మెంట్ ప్రస్తుతం బఫర్‌జోన్‌లో ఉందని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. మొత్తం 6.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ అపార్ట్‌మెంట్ ఉండగా.. అందులో 2.5 ఎకరాలు బఫర్ పరిధిలో ఉందని చెప్పారు. కాగా, మూసీ నదికి రెండువైపులా 50 మీటర్ల వరకు మాత్రమే స్థలాలను అధికారులు తెలిపారు. ఇతర వదంతులు నమ్మొద్దని సూచించారు. భూసేకరణ నోటిఫికేషన్‌తో అపార్ట్‌మెంట్ వాసులు ఒక్కసారిగా ఆందోళనకు గురి అవుతున్నారని.. ప్రభుత్వం వారి అంగీకారంతోనే ఆస్తుల స్వాధీన ప్రక్రియను ప్రారంభిస్తుందని తెలిపారు. బఫర్ జోన్‌లో నిర్మాణాలను స్వాధీనం చేసుకొని తగిన నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాజేంద్రనగర్, గండిపేట మండలాల్లో 85 ఎకరాలను స్వాధీనం చేసుకోనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఆస్తుల స్వాధీనంపై ఇంకా సర్వేను ప్రారంభించలేదని అన్నారు.



## మంత్రివర్గంలోకి నందమూరి
# మెగా ఫ్యామిలీ!

**ముద్ర న్యూస్:**

పొలిటికల్ గ్యాసిప్స్ అనేవి సర్వసాధారణం. ఎన్నికలతో పని లేకుండా ఇవి వినిపిస్తూనే ఉంటాయి. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ విషయంలో ఒక వార్త వైరల్ అవుతోంది. త్వరలో నందమూరి బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వబోతున్నారు అన్నది ఈ వార్త సారాంశం. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉన్న నేపథ్యంలో నందమూరి బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వబోతున్నారనే వార్త పొలిటికల్ వర్గాల్లో హల్చల్ చేస్తోంది. అదే జరిగితే నందమూరి అభిమానులకు శుభవార్త. అయితే అదే సమయంలో కొన్ని రకాల సమీకరణల దృష్ట్యా.. బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం సాధ్యమేనా అనే చర్చ నడుస్తోంది.

**నందమూరి ఫ్యామిలీకి ప్రత్యేక స్థానం..**

ఏపీ రాజకీయాలతో పాటు సినిమా రంగాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. ఎన్టీఆర్ నట వారసుడిగా తెరపైకి వచ్చారు బాలకృష్ణ. సినిమా రంగంలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. రాజకీయాల్లోకి కూడా వచ్చారు. 2014 నవ్యాంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తొలిసారిగా హిందూపురం నుంచి పోటీ చేసి గెలిచారు. హిందూపురం అంటే నందమూరి కుటుంబానికి పెట్టని కోట. అటువంటి చోట హ్యాట్రిక్ విజయం సాధించారు నందమూరి బాలకృష్ణ. ముచ్చటగా మూడోసారి గెలిచేసరికి బాలకృష్ణ కు మంత్రి పదవి దక్కుతుందని అంతా భావించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది.

**ఆ విమర్శకు చెక్..**

తెలుగుదేశం పార్టీలో నందమూరి ఫ్యామిలీకి సరైన ప్రాధాన్యత లేకుండా పోయిందన్న విమర్శ రాజకీయ ప్రత్యర్థుల నుంచి వినిపిస్తూ ఉంటుంది. కానీ అటువంటిదేమీ పట్టించుకోరు నందమూరి బాలకృష్ణ. తన సినిమాలు తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఎంత బిజీగా ఉన్నా హిందూపురం నియోజకవర్గానికి మాత్రం దగ్గరగానే ఉంటారు. ఇటీవల బాలకృష్ణ భార్య వసుంధర దేవి సైతం తరచూ హిందూపురం నియోజకవర్గం లో పర్యటిస్తూ వస్తున్నారు. బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని హిందూపురం నియోజకవర్గం ప్రజలతో పాటు నందమూరి కుటుంబాభిమానులు కోరుతూ వచ్చారు. అయితే ఇప్పటికే క్యాబినెట్లో బాలకృష్ణ అల్లుడు నారా లోకేష్ మంత్రిగా ఉన్నారు. బావ చంద్రబాబు సీఎం గా ఉన్నారు. బాలకృష్ణకు మంత్రి పదవి ఇస్తే రాజకీయ ప్రత్యర్థులు తప్పుడు ప్రచారం చేస్తారన్న ఆలోచన బాబులో ఉంది. ఇటువంటి నేపథ్యంలో బాలకృష్ణకు మంత్రి పదవి ఇస్తారా? అనేది అనుమానం.

**నాగబాబుతో పాటే..**

త్వరలో మెగా బ్రదర్ నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబును ఎమ్మెల్సీ చేశారు. విస్తరణలో ఆయనకు మంత్రి పదవి ఖాయం. అయితే మెగా కుటుంబంలో ఇద్దరికి ఇచ్చి.. నందమూరి కుటుంబంలో ఒకే ఒక్కడుగా ఉన్న బాలకృష్ణకు ఇవ్వకపోతే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని అంచనాలు ఉన్నాయి. పైగా నందమూరి కుటుంబాన్ని చంద్రబాబు పట్టించుకోవడం లేదన్న విమర్శకు బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా చెక్ చెప్పవచ్చు. అందుకే ఈసారి మంత్రి పదవి బాలకృష్ణ కు ఖాయం అన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. వీలైనంత త్వరగా పెండింగ్ సినిమాలు పూర్తి చేసి.. రాజకీయంగా యాక్టివ్ కావాలని చూస్తున్నారు బాలకృష్ణ . మెగా ఫ్యామిలీతో పాటు నందమూరి కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా.. ఆ రెండు కుటుంబ అభిమానులతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు స్కెచ్ వేసినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# కాశ్మీర్లో అతిపెద్ద ఆపరేషన్ సక్సెస్

**ముద్ర, డెస్క్ :**

జమ్మూకశ్మీర్‌లోని ఎన్‌కౌంటర్లు సాధారణమే. ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఉగ్రవాదుల కార్యకలాపాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. అయినా అప్పుడప్పుడు ముష్కరులు విరుచుకుపడుతున్నారు. వీరికి కశ్మీర్‌లోని స్థానికులు సహకారం అందిస్తున్నారు. ఇప్పుడు వీరిని కూడా గుర్తించే పనిలో కేంద్రం ఉంది. ఉగ్రవాదులకు సాయం చేస్తున్న ఉద్యోగులను కూడా తొలగిస్తోంది. అయితే కశ్మీర్‌లోని ఓ జిల్లాలోని ఓ కుగ్రామంలో ఉన్న ఏడుగురు ఉగ్రవాదులను హతమార్చడానికి సైన్యానికి ఏకంగా 326 రోజులు పట్టింది. ఇన్ని రోజులు పట్టు వదల కుండా పట్టు సడలించకుండా ఏరియా మొత్తాన్ని చుట్టుముట్టి.. అడవిలో దాగి ఉన్న ఏడుగురు ఉగ్రవాదులను సైన్యం హతమార్చింది. అయితే ఇంత సుదీర్ఘంగా ఆపరేషన్ జరగడం ఆశ్చర్యంగా ఉంది.

**అడవిలో నక్కిన ముష్కరులు..**

కిస్త్వార్ జిల్లా నుంచి జమ్మూ కశ్మీర్‌లోకి వెళ్లొచ్చు. దోడా ఉదంపూర్ దాడితే లడ్డాక్‌కు వెళ్లొచ్చు. నైరుతి వైపు వెళ్తే రజౌరీ, పూంజ్‌కు వెళ్లొచ్చు. అక్కడి హజీపీర్ పాష్ కొండ ప్రాంతాల నుంచి పాకిస్తాన్ వెళ్లొచ్చు. ఇంతటి కీలకమైన కిస్త్వాడ్‌లో ఛాత్రు అటవీ ప్రాంతం ఉంది. ఇక్కడ నిత్యం మంచు కురుస్తుంది. వేళ్లు కొంకర్లుపోయే చలి ఉంటుంది. ఇక్కడి గుహల్లో ఉగ్రవాదులు తలదాచుకున్నారు. మంచు కురిసే చీకటి అడవుల్లో దాగి ఉన్న వీరిని పట్టుకోవడానికి సైన్యం అలుపెరుగని కృషి చేసింది.

**ఆపరేషన్ ఛాత్రు**

ఆపరేషన్ ఛాత్రు పేరుతో చేపట్టిన సుదీర్ఘ ఆపరేషన్‌లో రాష్ట్రీయ రైఫిల్స్, సీఆర్పీఎఫ్, జెకేపీల కలిసిన ప్రత్యేక బృందం పాల్గొంది. పక్కద్బందీ, మిలటరీ ఇంటెలిజెన్స్‌పై ఆధారపడి 326 రోజులు ఆపరేషన్ నడిపింది. ఆరు సార్లు కాల్పులు జరిగాయి. మూడు ఎన్‌కౌంటర్లలో ముగ్గురిని మట్టుబెట్టారు. డ్రోన్‌లు, శాటిలైట్ ఇమేజెస్, అడ్వాన్స్‌డ్ కమ్యూనికేషన్ టూల్స్ ఉపయోగించారు.

హవల్దార్ మృతి..

గత జనవరి 18–19 తేదీల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో హవల్దార్ మృతి చెందాడు. ఇక ఫైనల్ ఎన్‌కౌంటర్ ఫిబ్రవరి 21, 22 తేదీల్లో జరిగింది. మిలటరీ డాగ్ టైసన్ గుహలో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించింది. ముష్కరుల కాల్పుల్లో గాయపడిన టైసన్.. పట్టుదలతో ఒకరిని పట్టుకుంది. తర్వాత సైన్యం అక్కడికి చేరుకుని ముగ్గురినీ మట్టుబెట్టారు. ఇందులో ఒకరు కశ్మీర్‌కు చెందిన జైష్–ఎ–మహ్మద్ కమాండర్ సైపుల్లా, మరో ఇద్దరు పాకిస్తానీలు. మొత్తానికి 326 రోజుల ఆపరేషన్‌ముగిసింది. తర్వాత గాయపడిన టైసన్‌ను హెలికాప్టర్‌లో శ్రీనగర్‌లోని ఆర్మీ ఆస్పత్రికి తరలించారు. 326 రోజులు సాగిన ఆపరేషన్‌లో సైన్యం త్యాగాలు, సాంకేతికత శ్రేయస్సును చాటింది. ఉగ్రవాదులను పూర్తిగా ధ్వంసం చేసి ప్రాంత భద్రత బలపడింది.



## ఆ ఆలయ గర్భగుడి తెరవడానికి
# 122 ఏళ్లు..
### ఇంతకాలం మూసివేత వెనుక పెద్ద కథే?

**ముద్ర డెస్క్ :**

ఆధ్యాత్మికతకు, దైవ భక్తికి పుట్టినిల్లు భారత దేశం. వందల ఏళ్లుగా హిందుత్వం కొనసాగుతోంది. వేల సంఖ్యలో ఆలయాలు నిర్మించారు. అయితే తర్వాత జరిగిన యుద్ధాలు, పరాయి పాలన, దండయాత్రలతో చాలా ఆలయాలు ధ్వంసమయ్యాయి. ఇక కొన్ని ఆలయాలు దశాబ్దాలుగా మూతబడే ఉన్నాయి. అలాంటి ఆలయాల్లో కోణార్క్ సూర్య దేవాలయ గర్భగుడి కూడా ఒకటి. 122 సంవత్సరాల తర్వాత ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. భారత పురావస్తు శాఖ 2025 డిసెంబర్‌లో ఇసుక తొలగింపు ప్రక్రియ ప్రారంభించింది.

**మూసివేతకు కారణాలు**

13వ శతాబ్దంలో నరసింహదేవుడు నిర్మించిన కోనార్క్ సూర్యదేవాలయాన్ని యునెస్కో వారసత్వ సంపదగా గుర్తించింది. అయితే స్మారకం 1903లో బలహీనపడింది. రాళ్లు ఊడిపడటం, గోడలు పగిలే పరిస్థితిలో ఉన్నట్లు అప్పటి బ్రిటిష్ అధికారులు గుర్తించారు. దీంతో లోపలికి భక్తులు వెళ్లకుండా గర్భగుడిని నదీ ఇసుకతో నింపి ద్వారాలు సీల్ చేశారు. ఇది కట్టడాన్ని లోపలి నుంచి బలంగా చేసింది.

తాజాగా తెవడానికి ప్రయత్నాలు.. అయితే 1903లో నింపిన ఇసుక ఇప్పుడు 15 నుంచి 17 అడుగుల కిందకు కుంగిపోయింది. దీంతో ఖాళీ ఏర్పడింది. మళ్లీ ఆలయ గోడలు పడిపోయే ప్రమాదం ఏర్పడింది. లేజర్ స్కానింగ్, ఎండోస్కోపీ పరిశోధనలతో స్టీల్ సపోర్ట్ అవసరం అని ఇంజినీర్లు గుర్తించారు. దీంతో స్టీల్ సపోర్టు ఏర్పడు చేయడానికి పశ్చిమ ద్వారం గుండా ఇసుకను మెల్లగా తొలగిస్తున్నారు. పూర్తిగా తొలగించడానికి కొన్ని నెలల సమయం పట్టే అవకాశం ఉంది.

**గర్భగుడిలో ఏముంది..**

సూర్యదేవాలయం గర్భగుడిలో అద్భుతమైన చెక్కడాలు ఉన్నాయి. నృత్యకారులు, దేవతల శిల్పాలు, 10 అడుగుల క్లోరైట్ సూర్య విగ్రహం ఉండే అవకాశం ఉంది. కళింగ శైలి రాతి స్తంభాలు, సంగీత స్తంభాలు (ఏడు స్వరాలు పలుకుతాయి) ప్రత్యేకం. ఇవి ధ్వని శాస్త్రం, లోహం శాలతో రూపొందించారు.

**ఖగోళ గడియారం రహస్యం**

సూర్య రథ ఆకారంలో 24 చక్రాలు (రోజు గంటలు), 7 గుర్రాలు (వారం రోజులు) ఉన్నాయి. చక్రాలు సన్‌డయల్‌గా పనిచేసి నిమిషాల కచ్చితత్వంతో సమయం చెబుతాయి. ప్రధాన ఆకులు 3 గంటలు, చిన్న గీతలు 3 నిమిషాలు సూచిస్తాయి. సూర్యోదయ కిరణాలు గర్భగుడి విగ్రహ పాదాలపై పడేలా డిజైన్ ఉంది.

**అయస్కాంత శక్తి..**

ఇక కోణార్క్ ఆలయ శిఖరంపై 52 టన్నుల అయస్కాంతం ఏర్పాటు చేశారు. దీని ప్రభావంతో విగ్రహం తేలేదని, నౌకల కంపాస్‌లు దెబ్బతిన్నాయని పురాణాలు. చెబుతున్నాయి. దాని తొలగింపు తర్వాత ఐరన్ ప్లేట్ల సమతుల్యత దెబ్బతింటూ కూలినట్లు వాదనలు ఉన్నాయి. 1200 మంది శిల్పులు 12 సంవత్సరాలు పని చేసినా శిఖర రాయి అమర్చలేకపోయారు. బిష్వ మహారాణా కుమారుడు 12 ఏళ్ల ధర్మపదుడు లోపాన్ని సరిచేసి పూర్తి చేశాడు. శిల్పుల పరువు కాపాడటానికి సముద్రంలో దూకి ప్రాణత్యాగం చేశాడు. ఈ కారణంగా ఆలయంలో పూజలు ఆగాయన్న ప్రచారం ఉంది. 122 ఏళ్ల తర్వాత తలుపులు తెరిచే పనులు మొదలయ్యాయి.

# ఏడంతస్థుల నిర్మాణానికి తాళం

(మొదటి పేజీ తరువాయి)

భవనానికి వెంటనే కట్టి, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ కుమార్ స్వయాన ఫోటో దిగారు. తొలుత భవన యజమాని భవన నిర్మాణ పనులు నిలిపివేసేందుకు, మున్సిపల్ నోటీసు స్వీకరించేందుకు ససేమిరా అన్నట్లు తెలిసింది. అధికారుల హెచ్చరించడంతో పనులు నిలిపివేసి ఫలాయనం చిత్తగించనిట్టు సమాచారం. కోర్టులో తేల్చుకుంటామంటూ నిట్టూరుస్తూ వెళ్లినట్టు స్థానికులు చెబుతున్నారు. గత పదిరోజులుగా 'ముద్ర' ఈ ఆక్రమణ, అక్రమ కట్టడాలకు సంబంధించి ప్రధాన శీర్షికలతో ప్రముఖంగా వార్తలను ప్రచురించింది. అక్రమ నిర్మాణాలపై చర్యలకు స్థానికులతో కలిసి వెంటపడుతూనే ఉంది. మొదట 'హైటెక్ సిటీలో 'హైటెక్' ఆక్రమణ' పేరుతో వార్తను ప్రచురించగా ఇజ్జత్ నగర్ లో కేవలం మూడంతస్థుల భవనాన్ని సీజ్ చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తూనే 'అసలు వదిలి కొసరు పట్టారని' మరో వార్తను 'ముద్రించింది'. స్థానికులు సైతం ఫిర్యాదుల పరంపర కొనసాగించారు. స్పందించిన అధికారులు గత 10 నెలల కాలంగా కొనసాగుతూ ఎనిమిది అంతస్థుల వరకు సాగిన భవనాన్ని సీజ్ చేశారు.



### దేశంలో టాప్ 2 లీడర్ : రాహుల్ గాంధీ


కాంగ్రెస్ పార్టీకి కీలక నాయకుడిగా ముందుకు సాగుతున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉంటారు.



# పదవీ కాలం రెండేళ్లు పెంపు

- **2028 ఫిబ్రవరి 25 వరకు మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి పదవీ కాలాన్ని మరో రెండేళ్లపాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను బుధవారం సాయంత్రం విడుదల చేసింది. రెండేళ్ల క్రితం బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి పదవీకాలం ఈనెల 24న ముగిసింది. ఈ నేపథ్యంలో కొత్త చైర్మన్ పై అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. ఆయన్ను మార్చి.. ఇతర సీనియర్ జర్నలిస్టు నాయకులకు అవకాశం కల్పిస్తారనే ప్రచారం జరిగింది. అయినప్పటికీ చివరికి శ్రీనివాస్ రెడ్డిని కొనసాగించడం వైపే ప్రభుత్వం మొగ్గు చూపింది. దీంతో 2028 ఫిబ్రవరి 25 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు.

**అభినందనలు వెల్లువ**

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా మరో సారి నియమితులైన సీనియర్ సంపాదకులు, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డికి ఐజేయూ, టీయూడబ్ల్యూజే, ఏపీయూడబ్ల్యూజే నాయకులు అభినందనలు తెలిపారు. ఐజేయూ సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్మూ, ఐజేయూ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, కార్యదర్శులు వై నరేందర్ రెడ్డి, డి సోమ సుందర్, డి.ఎస్. ఆర్ సుభాష్, జాతీయ కార్యవర్గ సభ్యులు కే సత్యనారాయణ, నగునూరి శేఖర్ అభినందనలు తెలిపారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు కే విరా హత్ అలీ, ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, కార్యదర్శులు, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఐజే యూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఏ ఇంద్రారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కే జయరాజ్ తదితరులు శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు.



# తెలంగాణలో హత్యారాజకీయాలు

- **రెండు నెలల పసిగుడ్డునూ చంపేశారు**
- **కుమ్మెర జాతర ఘటనకు సమాజమే తలదించుకోవాలి**
- **కులంపేరుతో దూషించి, దాడి చేసిన మానవ మృగాలను శిక్షించాలి**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ముద్ర, నాగర్ కర్నూల్ :**

తెలంగాణలో హత్యారాజకీయాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల చిన్నారి ప్రాణాలు తీయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబం నాగర్ కర్నూల్ లో బుధవారం చేపట్టిన దీక్షలో కేటీఆర్ పాల్గొని, మద్దతు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రెండునెలల పసిగుడ్డు ఏం పాపం చేసిందని, ఏం అడిగిందని పొట్టనపెట్టుకున్నారని ప్రశ్నించారు. మాటలకు, ఊహలకు అందని మహావిషాదమని, కుమ్మెర జాతరలో జరిగిన ఘటనకు తెలంగాణ సమాజమే తలదించుకోవాలన్నారు. మానవత్వానికి మాయని మచ్చ ఇది అని, దీనిపై రాజకీయాలు మాట్లాడటం సరికాదన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకూ పోరాడుతామని తెలిపారు. పసిపాప ప్రాణాలను బలిగొన్న హంతకులకు ఎవరూ అండగా నిలబడవద్దని విజ్ఞప్తి చేశారు. చిన్నారి తల్లిదండ్రులపై ఇష్టానుసారంగా దాడిచేసి, కులంపేరుతో దూషించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు బాధిత కుటుంబానికి అండగా నిలవకపోవడం హేయమన్నారు. హంతకులను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నించడం ఆ వ్యవస్థకే సిగ్గుచేటని విమర్శించారు. మనం ఎంత అభివృద్ధి చెందిన సమాజంలో ఉన్నా.. నేటికీ కులంపేరుతో దాడులు చేస్తుండటం దారుణమన్నారు. ఆ రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా ? మతం తెలుసా? ఏం తెలుసని నిండు జీవితాన్ని చిదిమేశారంటూ ఫైరయ్యారు. హంతకుడు ఏ పార్టీకి చెందినవాడైనా, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, చిన్నారి మరణానికి కారణమైన 8 మందినీ వెంటనే అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబానికి రూ. కోటి పరిహారం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అనుభవం, అర్హత ఉంటేనే ఇవ్వాలి

- **పార్టీకి నేను చేసిన సేవ సీఎంకు, పీసీసీకి తెలుసు**
- **రాజ్యసభ ఇవ్వాలని అడుగుతా**
- **రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**



అనుభవం, అర్హత ఉన్న వారికే రాజ్యసభ సీటు కేటాయించాలని రాష్ట్ర రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి..ఏఐసీసీకి సూచించారు. పార్టీ పరంగా రాజ్యసభ ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తే బావుంటుందని అభిప్రాయపడ్డారు. ఏళ్ల నుంచి కాంగ్రెస్ లోనే కొనసాగుతూ.. పార్టీ బలోపేతం కోసం పని చేసిన తనకు రాజ్యసభ పదవి కేటాయించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం గాంధీభవన్ లో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. గతంలో సౌత్ ఇండియాకు జాతీయ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్ష పోస్ట్ ఇవ్వాలని ఏఐసీసీని అడిగానని కోదండ రెడ్డి చెప్పారు. కానీ అనుకోని కారణాలతో ఆ పదవి తనకు రాలేదన్నారు. అయినా ఏ మాత్రం నిరాశపడకుండా పార్టీ కోసం పని చేస్తూనే ఉన్నానన్నారు. అందుకే రాజ్యసభ కావాలని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు అధిష్టానాన్ని అడుగుతానని చెప్పారు. అర్హత ఉన్నవారికి పదవులు ఇవ్వాలన్న ఆయన.. పార్టీలో కార్యకర్తకు రాజ్యసభ అవకాశం ఇచ్చినా తనకు సంతోషమేనన్నారు. అయితే రాజ్యసభ అవకాశం కోసం తాను మాత్రం ఢిల్లీకి వెళ్లనని స్పష్టం చేశారు.

# అక్షరధామంలో ఆరని ఆవేదన












- **బాసరలో వికసించకముందే రాలుతున్న విద్యాకుసుమాలు!**
- **మరో విద్యార్థిని ఆత్మహత్య**
- **క్యాంపస్ లో ఉద్రిక్తత**

**ముద్ర ప్రతినిధి, నిర్మల్:**

నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల మృత్యుఘోష మళ్ళీ మొదలైంది. చదువుకుని బంగారు భవిష్యత్తున్న విద్యార్థులు అర్ధంతరంగా తనువు చాలిస్తున్నారు. వ్యక్తిగత కారణాలు కొందరివైతే.., చదువు ఒత్తిడి తట్టుకోలేక మరికొందరు తనువు చాలిస్తున్నారు. ట్రిపుల్ ఐటీ ఆవిర్భావం నుంచి ఇప్పటి దాకా ప్రతి ఏటా నలుగురైదుగురు ఆత్మహత్యలు చేసుకుంటూనే ఉన్నారు. గత ఏడాదిగా సద్దుమణిగిన ఆత్మహత్యలు మంగళవారం రాత్రి వసంత ఆత్మహత్య చేసుకోవడంతో విషాద నెలకొంది. బాసరలో ఐఐఐటీ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ముప్పై మంది ప్రాణాలు గాల్లో కలిశాయి. గతేడాది ఏప్రిల్ మాసంలో పియుసి రెండో సంవత్సరం విద్యార్థి సిద్ధిపేట జిల్లా బండారుపల్లి గ్రామానికి చెందిన బుచ్చుక అరవింద్ హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదే నెలలో నిజామాబాద్ జిల్లా పెర్కిట్ కు చెందిన స్వాతి ప్రియ ఆత్మహత్యకు పాల్పడింది. ఇన్ని ఆత్మహత్యలు జరుగుతున్నా ప్రభుత్వాలకు పట్టడం లేదు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘటన చోటు చేసుకోగానే రాష్ట్ర ఐటి శాఖా మంత్రి కేటి రామారావు, ఉన్నత విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి లు ట్రిపుల్ ఐటీని సందర్శించి హామీల వర్షం కురిపించారు. కానీ అవి హామీలు గానే మిగిలపోయాయి. అదే సమయంలో ప్రతి పక్ష నేతగా ఉన్న రేవంత్ రెడ్డిని ట్రిపుల్ ఐటీలో ప్రవేశించేందుకు అనుమతించకపోతే మహారాష్ట్ర మీదుగా ట్రాక్టర్ లో బాసరకు చేరుకుని, గోడ దూకి లోపలికి ప్రవేశించారు. తమ ప్రభుత్వం రాగానే ట్రిపుల్ ఐటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా మారినా సమస్యలు మారలేదు. ఇక్కడ అత్యధిక సిబ్బంది కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్నారు. దీంతో వారు కేవలం పని చేసుకుని వెళుతున్నారే తప్ప విద్యార్థుల బాగోగులు పట్టించుకోవటం లేదు. 2007 నుంచి ఇప్పటి వరకు ఈ ట్రిపుల్ ఐటి చరిత్రను చూస్తే ఇన్చార్జీల పాలన, కాంట్రాక్ట్ ఉద్యోగులే తప్పా.., పూర్తి స్థాయి ఉద్యోగులు ఈ సంస్థ చరిత్రలోనే లేదు. గతంలో స్వాతి ప్రియ మృతి చెందిన రోజు వీసీ ప్రతిగా ఉన్న గోవర్ధన్ హైదరాబాద్ నుంచి ఆదరా బాదరాగా వచ్చారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే ఇక్కడి సమాచారం బయటకు వచ్చిందంటే వారిని టార్గెట్ చేయడం పరిపాటిగా మారిందని మాజీ విద్యార్థి ఒకరు చెప్పటం అక్కడి పరిస్థితికి అద్దం పడుతుంది. విద్యార్థులు మృతి చెందిన ప్రతి సారి గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని తరలించడం చూస్తే అనుమానాలు రేకెత్తుతున్నాయి. బాసరలో ఆత్మహత్యకు పాల్పడితే 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న భైంసాకు కాకుండా 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న నిర్మల్ కు తరలిస్తున్నారు. విద్యార్థులకు మనోధైర్యం కలిగించేలా మానసిక వైద్య నిపుణుల శిక్షణా తరగతుల ఊసే లేదు. గతేడాది నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల విద్యార్థులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారు ఈ సంస్థను దత్తత తీసుకున్నట్లు కూడా ప్రకటించారు. ఐతే అనంతరం సంస్థ అధికారుల తీరు మళ్లీ పాత పద్ధతిలోనే సాగింది.

**దుర్వినియోగమే కారణమా?**

ఇదిలా ఉంటే గతంలో ట్రిపుల్ ఐటీలో సమస్యలపై నిరసనలు వ్యక్తం చేసిన విద్యార్థులు బుధవారం విసి ఛాంబర్ వైపు దూసుకొచ్చే ప్రయత్నం చేయడం వెనుక కూడా బలమైన కారణాలున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల బాగోగులు అధికారులు పట్టించుకోకపోవటం ఒక కారణం. ఇటీవలే ట్రిపుల్ ఐటీలో కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగం జరిగినపుడు కూడా దాన్ని కప్పిపుచ్చే యత్నాలు చేయటం కూడా మరో కారణమని విశ్వసనీయంగా తెలిసింది.

### వ్యక్తిగత కారణాలతోనే ఆత్మహత్య?





నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న వనపర్తి జిల్లాకు చెందిన వసంత (19) అనే విద్యార్థిని బాలికల హాస్టల్లో మంగళవారం తెల్లవారు జామున ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకొని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన వెనుక ఉన్న వాస్తవాలను వెలికి తీయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు వైస్ ఛాన్సలర్ ఛాంబర్ ను ముట్టడించేందుకు దూసుకు వెళుతుండడంతో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.


**వ్యక్తిగత కారణాలేనా?**

పోలీసులు సంఘటన స్థలంలో సేకరించిన అంశాల ప్రకారం పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. మృతురాలు వసంత గణేష్ అనే యువకుడితో గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. మంగళవారం రాత్రి గణేష్ నుండి వచ్చిన ఫోన్ కాల్ అనంతరం మృతురాలు ఆందోళన చెందినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత మనోవేదనతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని భావిస్తున్నారు. అనంతరం ఫోన్, వాట్సాప్ బ్లాక్ చేసిందని సమాచారం. ఇదిలా ఉంటే మంగళవారం రాత్రే ఆమె ప్రియుడు గణేష్ కూడా హైదరాబాద్ లోని ఒక హాస్టల్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. గణేష్ ఆత్మహత్య విషయం తెలిశాక మృతురాలు వసంత చేతికి, మెడపై కత్తితో కోసుకున్నట్లు భావిస్తున్నారు. కాగా మెడపై, చేతిపై గాయాలు ఉండడం పట్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చివరగా ఫోన్ చేసిన గణేష్ , వసంత మధ్య ఫోన్ కాల్ లో ఏం జరిగింది? కుటుంబ సభ్యులు వీరి ప్రేమను అంగీకరించక పోవటమే వీరిద్దరి ఆత్మహత్యలకు కారణమా అన్న కోణంలో పోలీసులు విచారణ కొనసాగి స్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# శ్రీరాముడిగా భక్త నరసింహుడు

- **హనుమంత వాహన శేవలో దర్శనం**
- **కన్నుల పండువగా లక్ష్మీ నృసింహుని కల్యాణోత్సవం**

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**



సత్యం, ధర్మం, త్యాగానికి ప్రతీక అయిన శ్రీరామ అలంకారంలో భక్తవత్సలుడు శ్రీ లక్ష్మీ నరసింహుడు భక్తులకు దర్శనమిచ్చాడు. బ్రహ్మోత్సవాలలో బుధవారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీ స్వామివారిని శ్రీరామ అలంకారం గావించి హనుమంత వాహన శేవలో అలంకరించి భక్తుల జయ జయ ధ్వనాలతో తిరువీధులలో ఊరేగించారు. వేడుకల్లో కార్యనిర్వహణాధికారి జె.భవానీ శంకర్, ఆలయ అను వంశికధర్మకర్త బి.నరసింహమూర్తి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు ఎమ్.హనుమంతరావు ఉప కార్య నిర్వహణాధికారి, సహాయ కార్య నిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

**హనుమంత వాహన శేవ ప్రత్యేకత**

శ్రీరామ అవతారమును త్యాగబ్రహ్మ వర్ణించుచూ ఎంత ముద్దో ! ఎంత సొగసో ! ఎవరి వల్ల వర్ణింపతగునో ! అని శ్రీరామచంద్ర స్వామి యొక్క ముగ్ధ మనోహర సౌందర్యం వర్ణింపబడుచున్నది. వాల్మీకి రామాయణంలో శ్రీరామ చంద్రుడిని పరివిధములుగా వర్ణిస్తూ "రిపూణాం అపి వత్సలః" అని పేర్కొనట రాముని కళ్యాణ గుణములను తెలియజేయుచున్నది. సీతమ్మవారు శ్రీరాముని పరాక్రమమును పేర్కొనుచు రావణుడితో "నృసింహంభీమసంకాశం అహంరామం అనువ్రతా" అని రాముడిని నృసింహ రూపంలో పేర్కొనుట ఎంతో విశేషమై ఉన్నది. క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారు రామదూతగా స్వామిని తిరు వీధిలో ఊరేగింపు గావించుచు భక్తులను ఆనందింపజేయుట ప్రత్యేకతను కలిగియున్నది. శ్రీ స్వామి వారు కూడా భక్తపరాధీనుడనే భావనను ఈ హనుమంత వాహన సేవలో దర్శింపచేయుచున్నాడు. సాయంకాలం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాదనల అనంతరము రాత్రి శ్రీ స్వామివారిని " గజవాహనశవ" లో శ్రీ స్వామి వారిని అమ్మవారలను అలంకరించి బ్రహ్మోత్సవ తిరు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించెదరు.

### కళ్యాణ మహోత్సవ ప్రత్యేకత

ఉత్సవాల దేవుడిగా ప్రసిద్ధినొందిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవము ఎన్నో ప్రత్యేకతలను కలిగి ఉన్నది. కళ్యాణమంటేనే ఆనందకారకమని లోకాలన్నీ భగవంతుడి యొక్క కళ్యాణ వేడుకలను వీక్షించి స్మరించి తరించుట ప్రసిద్ధమైనది. జగదానందనమును కలిగించమని దేవతలందరిని సపరివారంగా కళ్యాణ మహోత్సవానికి విచ్చేసి భక్తకోటిని ఆశీర్వదింప చేయమని ఆయా దేవతలను ఆహ్వానించి వారి శుభాశీస్సులు ఈ లోకానికి అందింపచేయుట మొదలగు అనేకములైన పుణ్యఫలములు ఈ కళ్యాణ వేడుకలో దర్శింపవచ్చును. కళ్యాణమహోత్సవంలో కళ్యాణమూర్తులైన శ్రీ స్వామివారిని అమ్మవారిని దర్శించిన ముక్తి కరతలామలకమని భక్తకోటి విశ్వసించుట, తమ మొక్కు కళ్యాణములను నిర్వహించుకొనుట అనాదిగా కొనసాగుతున్నది. శ్రీ స్వామి అమ్మవారల గోత్ర ప్రవరలు అచ్యుత సౌభాగ్య గోత్రములని వాటి వలన లోకంలోని సమస్త ప్రాణికోటి ప్రకృతి మండలం భగవత్ అనుగ్రహ పాత్రతను పొందగలదని పేర్కొనబడుచున్నది. ఎన్నో విశేషములను కలిగిన తిరు కళ్యాణ మహోత్సవ వైభవం వర్ణనాతీతమై భగవత్ సంపూర్ణ అనుగ్రహ ప్రదాతయై ప్రసిద్ధినొందియున్నది.

# కూకట్‌పల్లి సమస్యల పై డీజీపీకి వినతి

- **ట్రాఫిక్, ఆక్రమణలపై మాధవరం కాంతారావు ఫిర్యాదు**

**ముద్ర కూకట్‌పల్లి :**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావుతో కలిసి రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ని మర్యాదపూర్వకగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు కీలక సమస్యలను డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు.కేపీహెచ్‌బీ కాలనీ మోదటి రోడ్ లోని సర్వీస్ రోడ్డు విపరీతమైన ఆక్రమణలకు గురైందని, దీనివల్ల నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. స్థానిక దేవాలయాల ప్రహరీ పక్కనే హలీం సెంటర్లు ఏర్పాటు చేయడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని, ఆ ప్రదేశాల్లో రద్దీ పెరిగి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కెపిహెచ్బి 3వ ఫేజ్ లోని ఎల్ ఐ జి పార్కులు ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని, దీనివల్ల స్థానిక నివాసితులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని డీజీపీకి వివరించారు. "కూకట్‌పల్లిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజల దైనందిన జీవనానికి ఆటంకం కలిగిస్తున్న ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని మాధవరం కాంతారావు డీజీపీకి వివరించారు

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
గురువారం 26.02.2026

# 4 వేదిక
Peoples Voice

మీ 'ముద్ర' వేయండి

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిననేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com

## న_కలం

### ఫిబ్రవరి 26... హేమలత లవణం జయంతి

### ఆచరణాత్మక మానవతావాది

# హేమలతా లవణం



జోగినీ దురాచార నిర్మూలన, నేరస్థుల సంస్కరణల కోసం అవిరళ కృషి చేసిన మహిళా సంఘ సంస్కర్త, ప్రముఖ రచయిత్రి డాక్టర్ హేమలతా లవణం. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో సంఘ సంస్కరణ ఉద్యమానికి విశేష సేవలు అందించారు. సమాజంలో విస్మృతులైన దళితులు, గిరిజనులను సంస్కరణోద్యమంలో చేర్చి ఒక ప్రధాన మైలురాయిగా నిలిచారు. సుప్రసిద్ధ కవి గుఱ్ఱం జాషువా కుమార్తెగా, గోపరాజు రామచంద్రరావు (గోరా) కోడలిగా, లవణం జీవిత భాగస్వామిగా, అన్నింటికంటే గొప్ప సంఘ సంస్కర్తగా గుర్తింపు పొందారు.

ఆస్తికురాలిగా జీవితం ప్రారంభించిన ఆమె, అనుభవాల ద్వారా నాస్తికత్వాన్ని ఆచరించారు. ప్రశ్నించే స్వభావం, అణగారిన వర్గాల అభ్యున్నతిపై తపన ఆమెను సేవా మార్గంలో నడిపించింది. స్టువర్టుపురం దొంగలను సంస్కరించి సమాజంలో చేర్చిన కీర్తి ఆమెది.

హేమలతా లవణం 1932 ఫిబ్రవరి 26న గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు. గుంటూరులో విద్యనభ్యసించి, మద్రాసు క్వీన్స్ కళాశాలలో బి.ఏలో బంగారు పతకం సాధించారు. గోరా కుమారుడు లవణంతో వర్ణాంతర వివాహం చేసుకున్నారు. వినోబా భావే భూదాన యాత్రలో పాల్గొని చంబల్ లోయ దొంగలలో మార్పు తీసుకురావడానికి కృషి చేశారు.

1961లో వాసవ్య విద్యాలయం స్థాపించి సమత, మమతల కోసం పనిచేశారు. శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లో ఆర్థిక సమతా మండలి ద్వారా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేశారు. 1981లో కావలిలో 'నవవికాస్' సంస్థను ప్రారంభించి అణగారిన వర్గాలను ఆదుకున్నారు. జోగినీ వ్యవస్థ నిర్మూలన కోసం 'సంస్కార్' వంటి సంస్థల ద్వారా పనిచేసి వేలాది జోగినులకు పునరావాసం కల్పించారు. ఈ కృషి ఫలితంగా జోగినీ వ్యవస్థ నిర్మూలన చట్టం అమల్లోకి వచ్చింది.

వర్ణాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించి, బాలికల విద్య కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారు. నేరస్తుల పిల్లల కోసం 'చైల్డ్ ఎట్ రిస్క్' కేంద్రాన్ని స్థాపించారు. అంధ విశ్వాసాల నిర్మూలనకు కృషి చేశారు.

జాషువా రచనలను ప్రచురించడంతో పాటు, స్వయంగా అనేక గ్రంథాలు రచించారు. 'జీవన ప్రభాతం' నవలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం లభించింది. ఆత్మగౌరవ, దేశస్నేహి, ఎథీయిస్ట్ ఎచీవ్‌మెంట్, రెడ్ అండ్ వైట్ బ్రేవరీ, సావిత్రి పూలే వంటి అనేక అవార్డులు అందుకున్నారు.

విపత్తుల సమయంలో సహాయక కార్యక్రమాల్లో పాల్గొని సేవలందించారు. తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ సహా పలు గౌరవాలు అందుకున్నారు. గుఱ్ఱం జాషువా ఫౌండేషన్ స్థాపించి కవులను ప్రోత్సహించారు.

అండాశయ క్యాన్సర్‌తో బాధపడుతూ 2008 మార్చి 20న విజయవాడలో కన్నుమూశారు. ఆమె సేవలు భారత సంఘ సంస్కరణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి.

- రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.... 9440595494

## నక్సలైట్ ఉద్యమ ఎత్తుగడలపై విభేదాలు

# లొంగుబాట్లను ఏ విధంగా చూడాలి!



'సాయుధ పోరాటం ద్వారానే రాజ్యాధికారం సాధ్యం' అనే సిద్ధాంతాన్ని నమ్ముకొని పనిచేస్తున్న మావోయిస్టు పార్టీ తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది.గత కొంతకాలంగా మావోయిస్టు అగ్రనేతలు ఒకరి తరువాత ఒకరు పోలీసులు సమక్షంలో జనజీవన స్రవంతిలో కలస్తున్నారు. ఈ నెల 24 న మరో నలుగురు అగ్రనేతలైన మావోయిస్టు పోలీట్ బ్యూరో సభ్యులు తిప్పరి తిరుపతి అలియాస్ దేవుజీ, సెంట్రల్ కమిటీ సభ్యులు మల్ల రాజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కమిటి కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న తెలంగాణ డిజిపి బి శివధర్ రెడ్డి సమక్షంలో లొంగిపోయారు.

### 44 ఏళ్ల అడవిజీవితం విడనాడిన తిరుపతి

మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్కౌంటర్ తర్వాత పార్టీ అప్రకటిత కార్యదర్శిగా సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇన్చార్జిగా, పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తూ కరీంనగర్ జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి లొంగుబాటు మావోయిస్టు ఉద్యమానికి పెద్ద షాక్ అనే చెప్పాలి. 44 ఏండ్లు మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలో పనిచేస్తూ.. 2004లో పీపుల్స్ వార్, ఎంసిసిఐ విలీనమై సీపీఐ మావోయిస్టు పార్టీగా ఏర్పడ్డాక పొలిట్ బ్యూరో సభ్యుడయ్యారు. ములుగు జిల్లాకు చెందిన బడి చొక్కా రావు అలియాస్ దామోదర్ 28 ఏండ్లుగా మావోయిస్టు పార్టీలో తెలంగాణలో వివిధ స్థాయిలో పని చేశారు. గత ఏడాది నుంచి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. పీపుల్స్ లిబరేషన్ గరిల్ల ఆర్మీ ఒకటవ బటాలియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తూన్న ఆంధ్రకు చెందిన నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న గత ఏడాది నుంచి తెలంగాణ కమిటీలో పనిచేస్తున్నారు.లొంగిపోయిన నలుగురు మావోయిస్టు నేతలపై ఉన్న రివార్డు మొత్తాన్ని రూ. 90 లక్షలను వారికి అంద జేశారు. ఈ సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టు పార్టీలో ఇంకా తెలంగాణకు చెందినవారు 11 మంది ఉన్నట్లు తెలిపారు.

### ప్రజా ఉద్యమాలలో ఉంటాం:

ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రాజకీయ జీవితం కొనసాగిస్తానని ప్రజా సమస్యలపై తమ పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. మల్ల రాజిరెడ్డి మాట్లాడుతూ మావోయిజానికి ఎప్పుడూ ముగింపు ఉండదని, పోరాట పద్ధతుల తీరు మాత్రమే మారుతుందని, ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తున్న వారిని సంఘటితం చేసుకుంటూ తాను ప్రజాక్షేత్రంలోనే ఉంటానన్నారు.

### ఆపరేషన్ కగార్ తో ఎన్కౌంటర్లు:

కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఉన్న బిజెపి ప్రభుత్వం 2026 మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతుంది. వారి ఆదేశాల మేరకు బిజెపి పాలిత రాష్ట్రాలు దూకుడుగా వెళుతున్నాయి.ఇప్పటికే 'ఆపరేషన్ కగారు' పేరుతో గత ఆరు మాసాలలో 521 కి పైగా నక్సలైట్లను ఎన్కౌంటర్ పేరుతో హతమార్చారు. వేల మంది పారా మిలిటరీ స్పెషల్ పోలీస్ దళాలతో చత్తీస్ గడ్ లో దండకారణ్యంలోని నక్సలైట్ స్థావరాలపై అణు అణువునా గాలిస్తూ రాత్రింబవళ్లు కూబింగు నడిపిస్తున్నారు. వీరికి అధునాతనమైన ఆయుధాలతోపాటు,డ్రోన్ల ద్వారా సెన్సింగ్ కూబింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు. 'ఆపరేషన్ కగార్'తో చత్తీస్గడ్ నుంచి కకా వికలమైన మావోయిస్టులు చాలామంది లొంగిపోయారు. కొద్ది మంది మాత్రమే పోరాట పంధాలో కొనసాగుతున్నారు. వారు కూడా సెల్ఫ్ రక్షణ కొరకు ఇటీవల కాలంలో దండకారణ్యం నుండి తల దాచుకొనుటకు నిఘాలేని మైదాన ప్రాంతాలకు సేల్టర్సు మారుస్తున్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ లో సురక్షిత ప్రాంతాలకు వచ్చి షెల్టర్స్ పొందుతున్న వారి ఉనికిని పసిగట్టిన నిగా వర్గం ఒకే రోజున 50 మంది నక్సల్స్ ను అరెస్టు చేయడం జరిగింది. మరి కొంతమంది లొంగిపోవడానికి సిద్ధమవుతున్నారనే వార్తలు వస్తున్నాయి.

### విబేదాలతో లొంగుబాట్లు -ఆయుధాలు అప్పగింత!

మరోవైపు నక్సల్స్ ఉద్యమంలోనాలుగు దశాబ్దాలకు పైగా పనిచేస్తు ఉన్నత స్థానంలో ఉన్న నాయకులు మల్లోజుల వేణుగోపాలరావు, తక్కల్లపల్లి వాసుదేవరావు లాంటి కీలక నేతలు 'సాయుధ పోరాట పందా' ను వీడి, ప్రభుత్వానికి ఆయుధాలు అప్పగించారు. వీరితోపాటు దాదాపు 350 మంది దళసభ్యులు వారి నాయకత్వంలో సాయుధ పోరాటానికి స్వస్తి పలుకుతు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమక్షంలో ఇటీవల లొంగిపోయారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి వారి చేతికి రాజ్యాంగ ప్రతిని అందజేశారు.

### పార్టీ ఎత్తుగడుల తప్పిదమే..

మల్లోజుల వేణుగోపాల్ 45 సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీలో పని చేశారు. కేంద్ర కమిటీ, పొలిట్ భ్యూరోలో 28 ఏండ్లుగా పనిచేస్తూ వస్తున్నారు. వారు పార్టీ ఎత్తుగడల తప్పిదమే సాయుధ పోరాటాన్ని దెబ్బతీసిందని, అందుకే పట్టున్న ప్రాంతాల్లో పార్టీ క్యాడరును కోల్పోతున్నామని మల్లోజుల వేణుగోపాల్ పేర్కొన్నారు. పార్టీ ఎత్తుగడ తప్పిదాలతో అనేక నష్టాలు, బలిదానాలు కావడానికి తాను కూడా ఓ కారణమేనని, అందుకే తన బాధ్యతల నుంచి తప్పుకుంటున్నానని తెలిపారు. ' మా పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అమరుడు కావడానికి ముందు ఆయుధాలు విడిచి పెట్టి శాంతి చర్చలకు సిద్ధం కావాలని' ప్రతిపాదించారని తక్కళ్లపల్లి తెలిపారు.

### పార్టీ విధానం-ఎత్తుగడలపై అంతర్గర చర్చలు:

పార్టీ విధానము– ఎత్తుగడలపై అంతర్గత చర్చలు రహస్యంగా జరుగుతున్నట్లు.. తమ ఉనికిని కాపాడుకొనుటకు పోరాట విరమణ ప్రకటించడమే ప్రస్తుతం మన ముందున్న మార్గమని చర్చలు సాగుతున్నాయని ఇటీవల లొంగుబాటు ప్రకటిస్తున్న దళ నాయకుల బట్టి తెలుస్తుంది.

### ఆయుధాలు వీడే యోచనలో మరికొందరు ముఖ్యలు!

నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన మావోయిస్టు అప్పటి పిపుల్స్ వార్ ఉద్యమం తీవ్ర ఒడు దొడుకులకు లోనవుతుంది. వరుస ఎన్కౌంటర్లు.. లొంగుబాట్లతో సతమతమవుతున్న పార్టీలో అగ్ర నేతలే ఉద్యమ పందా వీడుతున్నారు. ఇన్నాళ్లు మావోయిస్టుల్ని అక్కున చేర్చుకున్న దండకారణ్యంలో మసలేని పరిస్థితులు నెలకొనడంతో అగ్ర నేతలు ఆయుధాలను వీడుతున్నారు. ప్రస్తుతం పార్టీలో కీలకంగా ఉన్న మరికొందరు సైతం ఉద్యమాన్ని వీడి జన జీవన స్రవంతిలో కలిసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలుస్తుంది. కొంతకాలంగా పార్టీకి ఎదురవుతున్న గడ్డు పరిస్థితుల నేపథ్యంలో ఉద్యమంలో పురోగమించే అవకాశం లేదని గ్రహించిన నేపథ్యంలోనే ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. ముఖ్యంగా అబూజ్ మడ్ గుండెకోట్ లో మే 21న పార్టీ ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ ఎన్కౌంటర్లో మృతి చెందిన అనంతరం శ్రేణిలో తీవ్ర నిరాశ నెలకొంది. మరోవైపు ఈ ఏడాదిలోనే కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, బాలకృష్ణ, గణేష్, కట్ట రామచంద్ర రెడ్డి, కదారి సత్యనారాయణ రెడ్డి, హిడ్మా మృతి చెందడం, అగ్రనేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్న లొంగు పోవడం, చంద్రన్న, బండి ప్రకాష్ అనారోగ్య కారణాలతో సాయుధ మార్గం వీడి జనజీవన స్రవంతిలో కలవడం.. పార్టీకి కోలుకోలేని దెబ్బగా మారింది. ఈ నేపథ్యంలోనే ఇద్దరు ముఖ్య నేతలు, నలుగురు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, పదుల సంఖ్యలో పార్టీ క్యాడర్ తెలంగాణ పోలీసుల సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిసి పనిచేసేటందుకు ముందుకు వస్తున్నారు. వారిని స్వాగతిద్దాం. ఇక ముందుగూడ ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసేదేందుకు వస్తున్న మావోయిస్టు నక్సలైట్లు గ్రూపులను, వ్యక్తులను స్వాగతించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు ఆ వైఖరి తీసుకోవాలని కోరుతున్నాం


### సైద్ధాంతిక భేదాలతో బయటకు వస్తున్న నేపథ్యం:

గతంలో చాలామంది పలు కారణాలవల్ల లొంగుబాటు మార్గాన్ని ఎంచుకున్నారు. కానీ, ఈసారి సైదాంతిక విభేదాలతో బయటకు వస్తున్నారు. అది ఒకరిద్దరు వ్యక్తులుగా కాకుండా ప్రాంత కమిటీల వారిగా, బృందాల వారిగా ప్రభుత్వానికి ఆయుధాలను అప్పగిస్తున్నారు. అజ్ఞాత జీవితం వీడి బయటకు రావాలని ఇతర సహచరులకు పిలుపు ఇస్తున్నారు. ఈ పరిణామన్ని సాధారణ లొంగుబాటుగానో, 'విప్లవ ద్రోహం' గానో పరిగణించటం, వారిని శత్రు పూరిత వైఖరితో నిందించటం సబబు కాదు. వీరంతా కొన్ని దశాబ్దాలుగా తాము నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, కష్టాలకు ఓర్చుకొని ప్రజల కోసం పనిచేశారు. ప్రస్తుత పరిస్థితులు ఆ పంధాతో లాభం లేదనుకొని బయటకు వస్తున్నారు. ఒకసారి రహస్య జీవితంలోకి, సాయుధ పోరాట మార్గంలోకి వెళ్లినవారు అమరులయ్యేదాకా అదే దారిలో వెళ్లాలని కోరుకోవడం సమర్థనీయం కాదు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలకు అండగా.. అరాచక దోపిడీ వర్గాల నిర్మూలన కోసం సాయుద పోరాట మార్గాన్ని ఎంచుకొని ఇంతకాలం రహస్యంగా పోరాటం చేస్తూ వచ్చాం. నేడు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలను సమీకరిస్తూ వారి సమస్యలపై ఉద్యమించుటకు.. ఉద్యమాలు చేపట్టుటకు కలిసి రావలసిన అవసరం ఉన్నది. ఈ నేపథ్యంలో నేడు ఆయుధాన్ని వీడి రాజ్యాంగాన్ని చేతబూనుతున్నవారు చట్టబద్ధంగా ప్రజా సమస్యల పరిష్కార ఉద్యమాలను చేపట్టినా – వాటికి ఫలితం ఉంటుందా? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న!



ఉజ్జిని రత్నాకర్ రావు
9490952646
(సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకులు)

# ఎట్టకేలకు నెరవేరబోతున్న హెల్త్ కార్డుల కల



మెరుగైన వైద్యం కోసం వేతన జీవులు చకోర పక్షుల్లా ఎదురుచూస్తున్నారు. అతి త్వరలో ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్లకు రేవంత్ సర్కార్ డిజిటల్ హెల్త్ కార్డులు అందివ్వబోతున్నది. ఉద్యోగ సంఘాలతో చర్చల అనంతరం విధివిధానాలతో కూడిన ఉత్తర్వులు త్వరలో వెలువడబోతున్నాయి.ఈ నేపథ్యంలో ఇటీవల ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు గౌరవ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపాయి. గత ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఉచిత హెల్త్ కార్డులు జారీచేశారు. అలాగే వెల్ నెస్ సెంటర్లను అట్టహాసంగా ప్రారంభించారు. కొన్నాళ్ళు వెల్ నెస్ సెంటర్లలో వైద్యం అందినప్పటికి ఉద్యోగులకు సరిపడా వెల్ నెస్ సెంటర్లు అందుబాటులో లేకపోవడంతో అవి మూతబడ్డాయి. దీర్ఘకాలిక వ్యాధులకు జారీచేసిన హెల్త్ కార్డులు పనిచేయకపోవడం, ఇన్ పేషంట్, శస్త్ర చికిత్సలకు మాత్రమే హెల్త్ కార్డులు అలాగే దంతవైద్యం, నేత్ర వ్యాధులకు మాత్రమే పని చేయడం అది కొన్ని ఆసుపత్రులకే పరిమితం కావడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి.

హెల్త్ కార్డులకు సమాంతరంగా రీయంబర్స్ మెంట్ సౌకర్యమున్నా సంబంధిత పత్రాలు సమర్పించిన తదుపరి వైద్యశాఖ మంజూరికీ నాలుగు నెలల సమయం, మంజూరై వచ్చాకా నగదు ఉద్యోగుల ఖాతాల్లో జమకావడానికి ఆరు నెలలకు పైగా పడుతుండడంతో ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్లు అప్పుల పాలవుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు.

ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు నెలవారీ ప్రీమియం చెల్లిస్తాం మహాప్రభో అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించండి అని పలుమార్లు ప్రాతినిధ్యం చేయడంతో ప్రభుత్వం స్పందించి డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వడానికి రంగం సిద్ధం చేసింది.అయితే ఈ కార్డులైనా సరిగా పనిచేస్తాయా?మెరుగైన వైద్యం అందుతుందా? అన్న సందేహాలు వేతన జీవులను వెంటాడుతున్నాయి.గత వారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారు ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఉద్యోగుల మూలవేతనం నుండి 1.5 శాతం మినహాయించి దానికి సరిపడా మొత్తాన్ని ప్రభుత్వం జతచేసి వైద్యం అందిస్తామని చెప్పడంతో సంఘాలన్నీ అంగీకారం తెలిపాయి. అయితే 1.5 శాతం పై ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంఘాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎనభై వేల రూపాయల మూలవేతనం గల ఉద్యోగి నెలకు పన్నెండు వందల రూపాయలు ఆ లెక్కన ఏడాదికి పద్నాలుగు వేల నాలుగు వందల రూపాయలు మినహాంపు జరుగుతుంది.ఈ మొత్తానికి ప్రైవేటు ఇన్సూరెన్స్ కూడా వస్తుందని ఇక ప్రభుత్వం ఇచ్చినదేముందని పెదవి విరుస్తున్నారు. మెడికల్ రీయింబర్స్ మెంట్ ప్రక్రియలో వైద్యానికి అయిన ఖర్చులో ఎనభై శాతానికి పైగా చెల్లిస్తుండటం తో ఇప్పుడు ఈ మొత్తాన్ని మినహాయించడం పై వేతన జీవులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇక ఉపాధ్యాయుల్లో అయితే విభిన్నమయిన చర్చ జరుగుతోంది.అసలు ప్రభుత్వం జారీ చేస్తాం అంటున్న డిజిటల్ హెల్త్ కార్డులు అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అవుతాయా? అందరికీ ఏకరీతి వైద్యం అందుతుందా? ఉద్యోగుల నుండి మినహాయించిన ప్రీమియం కు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ జమచేస్తుందా? మినహాయించిన మొత్తాన్ని మరొక పద్దు తరలిస్తే పరిస్థితి ఏమిటి? డిజిటల్ హెల్త్ కార్డులు జారీచేసిన తదుపరి మెడికల్ రీయింబర్స్ మెంట్ ప్రక్రియ కొనసాగుతుందా? ఇత్యాది ప్రశ్నలకు సమాధానాల కోసం ఎదురుచూస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హాస్పిటల్ కు వెళ్లగానే డిజిటల్ హెల్త్ కార్డు సహాయంతో మెరుగైన వైద్య సేవలు అందే విధంగా ప్రభుత్వం నియమ నిబంధనలు రూపొందించాలి. గతంలో మాదిరిగా రెండు లక్షల రూపాయల పరిమితి విధించకుండా వైద్యం అందేలా అలాగే ఔట్ పేషంట్ సేవలు,హెల్త్ చెకప్ లకు కూడా అవకాశం కల్పించాలని,ఒక ట్రస్ట్ ను రూపొందించి దాంట్లో ఉద్యోగ సంఘాల నాయకులను కూడా భాగస్వాములను చేయాలని వారు కోరుతున్నారు.అదే విధంగా హెల్త్ కార్డుల జారీ చేసిన తదుపరి కూడా దానికి సమాంతరంగా మెడికల్ రీయింబర్స్ మెంట్ ప్రక్రియను కూడా కొనసాగించాలన్న డిమాండ్లు కూడా క్షేత్రస్థాయిలో వినిపిస్తున్నాయి. అయితే ఉపాధ్యాయ సంఘాల వాదన మరోలా ఉంది.ముందు కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమై సజావుగా కొనసాగుతూ ఉన్నట్లయితే ప్రస్తుతం 1.5 శాతాన్ని తగ్గించమని ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయవచ్చని చెబుతున్నారు. 1.5 శాతం అనేది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే.మెజార్టీ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు నెలవారీ ప్రీమియాన్ని క్యాడర్లగా వారీగా విభజించి ఎస్జీటీ తత్సమాన క్యాడర్ వారికి ఆరు వందలు,స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ వారికి ఎనిమిది వందల రూపాయలు ,ప్రధానోపాధ్యాయుల క్యాడర్ వారికి వెయ్యి రూపాయలు మినహాయించాల్సిందిగా ప్రాతినిధ్యం చేశాయి.

దీర్ఘకాలిక వ్యాధులకు చెసే శస్త్ర చికిత్సలకు పది లక్షలకు పైగా ఖర్చవుతున్న పరిస్థితుల్లో నేటికి గరిష్టంగా కేవలం రెండు లక్షల పరిమితిని ఐదు లక్షలకు పెంచాలి. అలాగే 1972 లోని ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ జీవో.74 ను సవరించాల్సిన ఆవశ్యకత ఉన్నది. అలాగే సెంట్రల్ గవర్న మెంట్ హెల్త్ ప్యాకేజీ రేట్లను సవరించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రభుత్వానికి ఇదివరకే ప్రాతినిధ్యం చేసింది.ఏ పదేళ్ళ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయుల గోడు ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరి వల్లే సమస్యలు గుట్టలుగా రుకుపో యి.గౌరవ ముఖ్యమంత్రి ఉద్యోగుల ఆరోగ్యం పై శ్రద్ధకనబరచి డిజిటల్ హెల్త్ కార్డు లు జారీ చేస్తామని చెప్పడం వేతన జీవుల్లో కొత్త ఆశలను చిగురింపచేసింది అనడంలో అతిశయోక్తి లేదు. హెల్త్ కార్డులు ద్వారా మెరుగైన వైద్యం అందుతుందని ఆశిద్దాం.



- సుధాకర్.ఏ.వి
★ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు
★ స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (STUTS)
★ 9000674747

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
26.02.2026 గురువారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**దేశంలో టాప్ 8 లీడర్ : కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్)**

తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టారు.



# విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలి

**ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి**

**ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి :**

విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రతి అంశంపై అప్డేట్ కావాలని, ప్రపంచంతో కనెక్ట్ లేకుంటే కెరీర్ మీద ఇంట్రెస్ట్ లేకుంటే చదువు టైం పాస్ అనుకుంటే కచ్చితంగా వెనుకపడతారన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ కచ్చితంగా ప్రతినెల కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహిస్తే విద్యార్థుల్లో మంచి స్కిల్స్ అలవడుతాయని సూచించారు. గ్రామీణ, పట్టణం నుంచి వచ్చేవాళ్ళు అకాడమిక్ లో ఎన్ని తెలివితేటలు ఉన్నా, శిక్షణ లేకుంటే ఇబ్బంది పడతారన్నారు.. ఎక్కడ కాంపిటీషన్ ఉంటే అక్కడ మన పిల్లల్ని పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషనర్




డాక్టర్. ప్రవీణ, తదితరులు పాల్గొన్నారు.

**పేదల కల ఇందిరమ్మ ఇల్లు**

ఇందిరమ్మ ఇండ్ల తో పేదల సొంతింటి కల సాకారమవుతున్నదని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని హన్వాడ, కొత్తపేట గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం సంక్షేమాన్ని అమలు చేస్తోందని, సొంత ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన లబ్ధిదారులను పూర్తిస్థాయి పారదర్శకతతో ఎంపిక చేసి, మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇళ్ల డబ్బు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. గూడు లేని కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు నిర్మించే వరకు కృషి ఆగదని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధరాం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్, సర్పంచ్ ఇస్నత్ సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాములు, మైనారిటీ అధ్యక్షుడు షబ్బీర్ హుసేన్, యాది రెడ్డి, బొక్కి రాములు, శేఖర్ గౌడ్ , కృష్ణయ్య గౌడ్ , కార్పొరేటర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి :**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల్లో పుట్టిన ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని, ఆడబిడ్డలకు ప్రతి రంగంలో భరోసా కల్పిస్తున్నామనిపేర్కొన్నారు.

## కాప్రాలో పారిశుద్ధ్య పనులు పనులను పరిశీలించిన కమిషనర్

- **ముద్ర, కాప్రా:**

శానిటేషన్ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కాప్రా సర్కిల్ పరిధిలోని సాకెట్ మెయిన్ రోడ్‌లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. రోడ్ల ఊడిక పనులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది, సంబంధిత ఇన్‌చార్జ్ ఎస్ఎఫ్ఏ అంజలిని ప్రధాన రహదారులు, కాలనీలలో శుభ్రత పరిస్థితులపై ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఆదర్శనగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను సందర్శించి, స్వచ్ఛ ఆటో సిబ్బంది ఇంటింటి చెత్త సేకరణ విధానం గురించి ఆరా తీశారు. వంపుగూడ డివిజన్‌లోని శ్రీనివాస కాలనీ డాబా గార్డెన్ ప్రాంతంలో చెత్త సేకరణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. స్వచ్ఛ ఆటో సిబ్బంది రోజు విడిచి రోజు వస్తున్నట్లు తెలపడంతో, ఇకపై ప్రతి రోజూ ప్రతి



ఇంటి నుండి చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. అధికారులు, కాలనీవాసులు పరస్పర సహకారం అందించాలని సూచించారు. దాబా గార్డెన్ ప్రధాన రహదారి సమీపంలోని ప్రభుత్వ స్థలంలో సెకండరీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఏర్పాటు కోసం అనుకూల స్థలాన్ని పరిశీలించారు. అవసరమైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రామ్కీ సంస్థ ప్రతినిధులు కాప్రా డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, డీఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రవి, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, రామ్‌కీ సంస్థ క్లస్టర్ ఇన్‌చార్జ్ వేణు, ఎల్‌బీ నగర్ జోనల్ ఇన్‌చార్జ్ కృష్ణ, సర్కిల్ ఇన్‌చార్జ్ నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన రమేశ్

**ముద్ర, కూకట్‌పల్లి:**

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ గుమ్మల శ్రీజనను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేశ్ బుధవారం కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పెండింగ్ సమస్యలు, చేపట్టాల్సిన తక్షణ చర్యలు, కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కూకట్‌పల్లి ప్రధాన కూడలి వద్ద రానున్న నూతన ఫ్లై ఓవర్ పనుల పురోగతి, జేఎన్‌టీయూ సమీపంలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు చేపట్టాల్సిన రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ ప్రణాళికలు, చెరువులను కాలుష్య రహితంగా మార్చి, వాటిని పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడం, కోర్ అర్బన్ రీజియన్‌లో భాగంగా డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థపై చర్చించారు. సమావేశం అనంతరం కమిషనర్ శ్రీజన మాట్లాడుతూ.. నియోజకవర్గ సమస్యలపై తమకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. త్వరలోనే జోనల్, సర్కిల్ స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

- **కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ముద్ర, వనపర్తి :**

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించి, చీఫ్ సూపరింటెండెంట్ కు పలు సూచనలు చేశారు. విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించే ముందు కచ్చితంగా తనిఖీలు నిర్వహించాలని, ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, గడియారాలు వంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో



ఉంచుకుని పరీక్షా కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం పరీక్షకు హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొలిరోజు మొదటి సంవత్సరం పరీక్షకు మొత్తం 385 మంది విద్యార్థులకు గాను 370 మంది హాజరయ్యారని, 15 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, జిల్లా ఇంటర్ విద్యా అధికారి అంజయ్య పాల్గొన్నారు.

## యూరియా యాప్ తో రైతులకు ప్రయోజనాలు

**ముద్ర, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**

ఈనెల 1న ప్రారంభించిన యూరియా బుకింగ్ యాప్ విజయవంతంగా అమలవుతూ రైతుల నుంచి విశేష స్పందన పొందుతోందని జిల్లా వ్యవసాయశాఖాధికారి డి.ఉష పేర్కొన్నారు. ఈనెల 24 వరకు తక్కువ వ్యవధిలోనే మొత్తం 35,290 మంది రైతులు యాప్ ను వినియోగించుకున్నారని తెలిపారు. తద్వారా 1,17,345 యూరియా సంచులను సక్రమంగా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. దీంతో యూరియా యాప్ పై జిల్లా రైతుల నమ్మకం మరియు చురుకైన వినియోగాన్ని స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. యూరియా యాప్ ద్వారా రైతులు అనేక ప్రయోజనాలను పొందారని గుర్తు చేశారు. ఇందులో ముందస్తు యూరియా బుకింగ్, రియల్ టైమ్ స్టాక్ వివరాల పారదర్శకత, ఎరువుల దుకాణాల వద్ద క్యూ లైను తగ్గింపు, క్రమబద్ధమైన, సమర్థవంతమైన పంపిణీ వ్యవస్థ, ఎరువుల దుర్వినియోగం, మళ్లింపుల నివారణ వంటి ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడించారు. రైతులు యూరియా యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకొని, అందుబాటులో ఉన్న నిల్వల ప్రకారం సులభంగా యూరియా పొందుతున్నారన్నారు. అధికారులు, ఎరువుల డీలర్లు, వలంటీర్ల సమన్వయంతో ఈ యూరియా యాప్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు.

## జగజ్యోతి బసవేశ్వర విద్యా సంస్థకు మున్సిపల్ నోటీసులు

**ముద్ర, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నెపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు సీరియస్ అయ్యారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినందుకు గాను 'జగత్ జ్యోతి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్' కు మున్సిపల్ కమిషనర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎన్నెపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 267/ఆ, 267/E లలో ఎటువంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే ఫంక్షన్ హాల్ కోసం టిన్ షెడ్, కాంపౌండ్ వాల్ నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై బిచ్చమ్మ అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లోని సెక్షన్లు 174, 178, 181 286 కింద ఈ నోటీసు జారీ చేశారు, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కమిషనర్ ఆదేశించారు. అనుమతులు లేకుండా ఎందుకు నిర్మాణాలు చేపట్టారో వారం రోజుల్లో వ్రాతపూర్వక వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్ణీత సమయంలోగా వివరణ ఇవ్వని పక్షంలో, సదరు అక్రమ నిర్మాణాలను మున్సిపల్ సిబ్బందితో తొలగిస్తామని, దానికి అయ్యే ఖర్చును కూడా సదరు సంస్థ నుంచే వసూలు చేస్తామని నోటీసులో హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు తెలియజేశారు.



## మాజీ కార్పొరేటర్ కు సన్మానం

ముద్ర, కూకట్‌పల్లి : కేపీహెచ్‌బీ డివిజన్ 4వ ఫేస్‌లోని సిద్ధి వినాయక దేవాలయం వేదికగా బుధవారం మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుకు ఆత్మీయ పౌర సన్మానం నిర్వహించారు. 4వ ఫేస్ మహిళా మండలి, కాలనీ అసోసియేషన్ మరియు ఆలయ కమిటీ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దీవించారు.

## కౌన్సిలర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలి

- **మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**ముద్ర, మల్కాజిగిరి:**

ప్రజా సమస్యలపై మున్సిపల్ కౌన్సిలర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. బోయినపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలియాబాద్ మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి, సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని పారదర్శకంగా, నిబద్ధతతో ప్రజాసేవ చేయాలని సూచించారు. అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు దాసరి రవి , యూసుఫ్ బాబా, పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు తుర్కపల్లి వాసులు హాజరయ్యారు.

## ఎస్పీ ని కలిసిన మున్సిపల్ చైర్మన్

**ముద్ర, వనపర్తి:**

వనపర్తి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఎస్ఎల్ఎన్ మాధవి రమేశ్, జిల్లా ఎస్పీ సునిత రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఎస్పీ, చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరిపాలన, పట్టణ అభివృద్ధి, ప్రజా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మహిళల రక్షణ, ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజా సమస్యల పరిష్కారం సమాజంలో విశ్వాసం, శాంతి, ప్రజల జీవన ప్రమాణాలు, భద్రత, క్రమశిక్షణ, చట్టపరమైన అవగాహన అన్నీ కలిసి వచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజల అవసరాలు, భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పరిపాలన సాగించాలని ఎస్పీ అన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**ముద్ర, కాప్రా:**

కాప్రా ఆదిత్యనగర్ లోని విజయ హైస్కూల్ పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. యజమాన్యం వివిధ భాగాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో తరగతి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులకు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల కరెస్పాండెంట్ రాజేశ్వర్ ప్రసంగిస్తూ విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో అనేక రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వరరావు ఈ కార్యక్రమానికి విచ్చేసి పరీక్షలకు సంసిద్ధత ఎలా కావాలో వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొప్పునూరు వీణ, ప్రధానోపాధ్యాయురాలు అద్దంకి పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవికాలం పొడగింపుపై హర్షం

**ముద్ర, నారాయణపేట:**

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పదవీకాలాన్ని మరో రెండేళ్లు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నారాయణపేట జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివ శంకర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నక్క శ్రీనివాస్, రాష్ట్ర డిజిటల్ మీడియా కార్యవర్గ సభ్యులు గణపరఘు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మీడియా రంగ అభివృద్ధికి దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.

## సీఎంసీ భవన నిర్మాణానికి స్థలాలు కేటాయించండి

- **ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే మాధవరం వినతి**

**ముద్ర, కూకట్‌పల్లి :**

నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కార్యాలయ భవన సముదాయాల నిర్మాణానికి కూకట్‌పల్లి పరిధిలోని ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ముఖ్యమంత్రికి లేఖ రాశారు. సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చే కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లకు కూకట్‌పల్లి కేంద్ర బిందువుగా ఉంటుంది. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు స్థలాలు లేదా హుడా (హుడా) ట్రక్ పార్క్ స్థలాలు భవన నిర్మాణానికి అత్యంత అనుకూలమని పేర్కొన్నారు. ఇక్కడ రోడ్డు, మెట్రో మరియు రైలు మార్గాలు అందుబాటులో ఉన్నాయని కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి ప్రజలు 10 నుండి 30 నిమిషాల్లో ఇక్కడికి చేరుకోవచ్చని వివరించారు. ప్రజలకు, ఉద్యోగులకు అన్ని విధాలా అందుబాటులో ఉండే కూకట్‌పల్లిలోనే సీఎంసీ భవనాలను నిర్మించాలని ఆయన సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజను కోరారు.

## వివాహ శుభకార్యాలలో మాజీ ఎమ్మెల్యే

**ముద్ర, తాండూర్:**

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని పలు కళ్యాణ మండపాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజి గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, మహిళ అధ్యక్షురాలు శకుంతల, మాజీ వైస్ ఎంపీపీలు స్వరూప వెంకట్ రెడ్డి, అన్నపూర్ణ, నాయకులు సంతోష్ గౌడ్, రుద్ర పాటిల్, ఉమా శంకర్, వెంకటేష్ చారి, టిప్పు అశ్వక్ తదితరులు ఉన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత పని చేయాలి

**ముద్ర, కాప్రా:**

భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువజనోత్సవాల గోడ పత్రికను బుధవారం విడుదల చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 95వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా యువజనోత్సవాలను (స్టాప్ డ్రగ్స్ స్టాప్ స్పోర్ట్స్, క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖన, ఉపన్యాస పోటీలు, రక్తదాన శిబిరాలు, యువ కవి, గాయకుల సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖుల సందేశాలు, మార్చి 1 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్,ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, టి.సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, యుగంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ మహమూద్, సల్మాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో 4 లీడర్: మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రజాదరణ పొందిన నాయకురాలు. కేంద్రానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడే నేతగా గుర్తింపు పొందారు.



# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**- పరీక్షా కేంద్రాలు తనిఖీ**



ముద్ర, కరీంనగర్: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఆర్ట్స్&కామర్స్), ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు.

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంత వరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు. ఒకేషనల్ కోర్సులు కలుపుకొని జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యా ర్థులు 15,389 మంది పరీక్షలు రాయా ల్సి ఉండగా మొదటిరోజు 400 మంది గైర్హాజరయ్యారు. 14,989 మంది పరీ క్షలు రాశారు. మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు చోటు చేసుకోలేదు.

# దేశంలో మావోయిస్టుల నిర్మూలన అసాధ్యం

**- సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



ముద్ర, కరీంనగర్: దేశంలో మావోయిస్టుల నిర్మూలన అసాధ్యమని సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో మావోయిస్టుల నిర్మూలన అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో అసమానతలు, ఆకలి, నిరుద్యోగం వంటి సమస్యలు కొనసాగుతున్నంత కాలం ఉద్యమాలు ఆగవని అన్నారు. మావోయిస్టుల ఏరివేతపై డెడ్‌లైన్‌లు విధించి పోలీసులను ఉసిగొల్పడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. భారీ పోలీసు బలగాల మోహరింపు, ఎన్‌కౌంటర్ల వాతావరణంలో అమాయక ప్రజలు బలైపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మావోయిస్టులపై చేస్తున్న వ్యాఖ్యలు అనుచితమని, అవి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. మావోయిస్టుల నిర్మూలన బీజేపీకి గగనకుసుమమవుతుందని అన్నారు. తెలంగాణలో కమ్యూనిస్టులు రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన చరిత్రను గుర్తు చేస్తూ, త్యాగాల పునాది మీద నిలిచిన ఈ నేలలో బీజేపీ రాజకీయంగా బలపడుతుందనుకోవడం కలగానే మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా బీజేపీ అధికార విస్తరణ కోసం ఏ హద్దుకైనా వెళ్లే ధోరణి సిగ్గుచేటని అన్నారు. సుప్రీంకోర్టు ఉచితాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ ప్రయోజనాల కోసం ఉచిత పథకాల పేర ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. నాగర్‌కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, అగ్రవర్ణ అహంకారంతో రెండు నెలల చిన్నారి బలి కావడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఐఆర్ కాపీ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమవుతోందని విమర్శించారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చినా, యాసంగి సాయం మొత్తాన్ని ఇప్పటికీ రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా మేనిఫెస్టోలో పేర్కొన్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం సముచితం కాదన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, రెవెన్యూ యంత్రాంగాన్ని పటిష్టం చేసి భూభారతి పథకాన్ని వెంటనే అమలు చేయాలని సూచించారు. సాదా బైనామాలతో భూములు కలిగి ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ వరప్రదాయినిగా పేర్కొనే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు దేవాదుల ఇరిగేషన్ పథకం, మల్లన్నసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టులకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టి నీటిని సమర్థంగా పంపింగ్ చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, టేకుమల్ల సమ్మయ్య, నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, న్యాలపట్ల రాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, గామినేని సత్యం, కూన రవి, శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ లో తొలిరోజు 95.70 శాతం హాజరు



ముద్ర ప్రతినిధి, నిర్మల్: జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల తొలిరోజు జిల్లాలో 95.70 శాతం హాజరు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ బాలబాలికల కళాశాలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పరీక్ష గదులను సందర్శించి, విద్యార్థులకు కల్పించిన వసతులను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాం టి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని సూచిస్తూ, పరీక్ష కేంద్రాల్లోని సీసీ కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. మొదటి రోజు పరీక్షకు మొత్తం 7,076 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, వారిలో 6,772 మంది (95.70%) హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల 304 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు ధృవీకరించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరశురాం, తహసీల్దార్ రాజు, అధికారులు తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలి

**- మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**
**- కలెక్టర్ అభిలాష అభినవ్**



ముద్ర ప్రతినిధి, నిర్మల్: నిర్మల్ జిల్లాను బాల్యవివాహాలు లేని, మాదక ద్రవ్యాలను వినియోగించని జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం అమలు, రహదారి భద్రత, బాల కార్మికుల సంరక్షణ తదితర అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది 45, ఈ ఏడాది ఇప్పటి వరకు 2 బాల్యవివాహాలను అడ్డుకున్నామని తెలిపారు. బాల్యవివాహాల సమాచారం అందిన వెంటనే సంక్షేమ, పోలీసు, విద్యాశాఖలు సమన్వయంతో వెళ్లి అడ్డుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, నిర్ణీత వయస్సు వచ్చే వరకు వివాహం జరపబోమని ధృవీకరణ పత్రాలు తీసుకోవాలన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాలబాలికలకు విద్యను అందించడంతో పాటు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన చర్యలు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. గంజాయి, నాటుసారా వంటి నిషేధిత పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం "బాల వివాహ ముక్త భారత్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో శ్రీ రేణుకా ఎల్లమ్మ బోనాలు

**- పాల్గొన్న మంత్రి 'పొన్నం'**



ముద్ర, జగిత్యాల: కొడిమ్యాల మండల కేంద్రంలో బుధవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడతూ గౌడ సంఘం ఆహ్వానం మేరకు ఇక్కడ జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. గతంలో మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్నప్పుడు, పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు అనేకసార్లు ఇక్కడికి వచ్చానన్నారు. రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదంతో ఈ ప్రాంతమంతా మంచి వర్షాలతో పాడిపంటలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు.

# మహిళల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి..

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



ముద్ర, కరీంనగర్: మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. లైంగిక వేధింపుల నిర్మూలన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత కేంద్రం ద్వారా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం–2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకల్ కమిటీ మెంబర్ రాజా రెడ్డి ఈ చట్టంపై అవగాహన కల్పించారు. ఫిర్యాదులకు సంబంధించిన అంశంపై వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరై మాట్లాడారు. జిల్లాలో మండల స్థాయిలో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు (ICC) ఏర్పాటు చేసి, మహిళల ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. నోడల్ అధికారులు చట్టం గురించి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

వచ్చే నెల 14 నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఉపాధ్యాయులకు సూచించారు. చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం అడిషనల్ కలెక్టర్ సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్నందున రోజు విధిగా పాఠశాలకు రావాలని, ఉపాధ్యాయులతో సందేహాలు నివృత్తి చేసుకుంటూ పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. మోడల్ పరీక్ష జవాబు పత్రాలను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి ఆనందం, ప్రధానోపాధ్యాయులు శోభారాణి పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- డీఈఓ దర్శనం భోజన్న**

ముద్ర ప్రతినిధి, నిర్మల్: వచ్చే నెల 14 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న కోరారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులతో పాటు సిఎస్, డివోలకు సెల్ ఫోన్ అనుమతి లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా గుర్తింపు కార్డు ధరించాలని సూచించారు. అనధికార వ్యక్తులను అనుమతించ కూడదని అన్నారు. పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్లో భద్రపరిచినప్పుడు తగు జాగ్రత్తలు వహించాలన్నారు. వికలాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్ష గదిని కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమి షనర్ ముదారపు పరమేశ్వర్, జిల్లా లోని 47 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, అదనపు డిపార్ట్మెంట్ అధికారులు, కస్టోడియన్లు పాల్గొన్నారు.




# లక్ష్యానికి చేరువలో రుణాల పంపిణీ

**- ఏప్రిల్ 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు రూ.11,358.47 కోట్ల రుణాల మంజూరు**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

ముద్ర, కరీంనగర్: జిల్లా కేంద్రంలోని కరీంనగర్ జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ సమావేశ మం దిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతులకు పంట రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ పురోగతి, పీఎం ఈజీపీ, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ పథకాల రుణాల లక్ష్య సాధనపై సమీక్ష జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు మొత్తం లక్ష్యంలో 84.55 శాతం రుణాలు పంపిణీ చేసినందుకు బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ అభినందించారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు జిల్లాలో మొత్తం రూ.11, 358.47 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను బ్యాంకర్లు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమన్వయంతో లక్ష్యసాధన వివిధ ఆర్థిక మద్దతు పథకాలలో వంద శాతం లక్ష్య సాధనకు బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు తమ పంట రుణాలను సమయానికి రిన్యూవల్ చేసుకునేలా అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖతో కలిసి ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రుణాలు పొందిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు సకాలంలో చెల్లింపులు చేయేలా ఆయా శాఖలు రికవరీపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. యువతకు ఉపాధి కల్పించే పథకాలలో చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎల్డిఎం ఆంజనేయులు, ఆర్బీఐ ఎల్డీఓ యశ్వంత్, నాబార్డ్ డిడిఎం ఎస్. జయప్రకాశ్, ఎస్బీఐ ఏజీఎం వెంకటేష్, యూబీఐ ఏజీఎం, టీజీబీ ఆర్ఎం బాలనాగు, కెడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, కోఆర్డినేటర్లు, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం, డిడబ్ల్యూఓ సరస్వతి, అదనపు డీఆర్డీఏ సునీత, పీడీ ఎంఈపీఎంఏ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



ముద్ర ప్రతినిధి, నిర్మల్: గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నిర్మల్ ఎంఎల్ఏ, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా సోన్ మండలంలో మండ లంలోని సోన్, కూచన్ పల్లి, బొప్పారం, న్యూ వెల్మల్ గ్రామాల్లో మొక్క జొన్న పంటను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. సుమారు ఒక్క సోన్ మండలంలోనే 1000 ఎకరాల పైనే పంట నష్టం వాటిల్లిం దని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్ట పోయిన ప్రతీ రైతును ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, న్యూ వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్, బొప్పారం సర్పంచ్ నరేష్, నాయకులు నరేష్, నర్సయ్య, శ్రీనివాస్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
26.02.2026 గురువారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



## దేశంలో టాప్ 5 లీడర్ : ఎం.కె. స్టాలిన్

తమిళనాడు ముఖ్యమంత్రిగా సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టారు. ద్రావిడ రాజకీయాలను బలపరిచే ప్రయత్నం చేస్తున్నారు.



# ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ముద్ర, ఖమ్మం:**



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, గాంధీ చౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నాపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్ష గదుల్లో వెలుతురు, తాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ ధైర్యం చెప్పారు. పరీక్ష సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, బాధ్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్ 1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పరీక్ష కేంద్రం తనిఖీ సమయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



# శ్రీవారికి పాదపద్మార్చన సేవ

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం ఫాల్గుణ మాసం శుక్ల పక్షం శిశిర రుతువు నవమి బుధవారం కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి 108 బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో పాదపద్మార్చన సేవ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. లోక కళ్యాణం కోసం శ్రీ సుదర్శన నారసింహ హవనం, అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. సాయంత్రం తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళ హారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.




# పెన్షన్ పెంచాలని ధర్నా

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచి బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి 5 శాతం నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురుపంగ ప్రకాష్, వనం ఉపేందర్ లు డిమాండ్ చేశారు. బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ రూ.6వేలు ఇస్తామని రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు పెంచకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 అమలు చేసి వారికి సంక్షేయానికి రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, జిల్లా నాయకులు కీసర వెంకటరెడ్డి, గౌడుగు దాసు, నాగు, నరసింహ, పున్న శ్రీధర్, శివగల రాములు, ఏషాల గోపి, పర్వతం సాలమ్మ, గర్దాసు సత్తయ్య, యాట చందు, హరిబాబు, మంచాల జనార్ధన్ పాల్గొన్నారు.

# వెలుగుమట్లలో విధ్వంసం

- బాధితులకు బాసటగా బీఆర్ఎస్ ఉంది
- నేడు బాధితులను పరామర్శించనున్న మాజీ మంత్రి కేటీఆర్
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు

**ముద్ర, ఖమ్మం:**




పేదల ఇళ్లను బలవంతంగా తొలగించి వెలుగుమట్లలో ప్రభుత్వమే విధ్వంసానికి పాల్పడి, ప్రజల జీవించే హక్కులను కాల రాయడం దుర్మార్గం, బాధితులకు బాసటగా బి.ఆర్.ఎస్ నిలుస్తోందని, బాధితులను పరామర్శించేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మంలో పర్యటించనున్నారని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 25 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లే కార్యక్రమానికి తెరలేపిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. లగచర్లలో గిరిజనుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం లాక్కునేందుకు అర్ధరాత్రి పూట పోలీసులను, పారా మిలటరీ బలగాలను పంపి గర్భిణీలు, వృద్ధులని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడి చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిదని విమర్శించారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారని, చిన్న పిల్లలు ఏడుస్తున్నా కనీసం జాలి కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం నడిబొడ్డున వెలుగుమట్ల గ్రామంలో జరిగిన ఘటన అత్యంత అమానుషమని అన్నారు. భూదాన్ ట్రస్ట్ బోర్డు ద్వారా పట్టాలు పొంది, గత కొంతకాలంగా నివసిస్తున్న 1895 మంది పేద కుటుంబాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో స్టేటస్ కో ఆర్డర్ ఉన్నప్పటికీ, వేల సంఖ్యలో పోలీసులను మోహరించి, ఒక యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు. పత్రికా స్వేచ్ఛను హరించి, మీడియాను కూడా అనుమతించకుండా ఒక ఎన్‌కౌంటర్ సీన్‌ను తలపించేలా బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు అంటూ మండిపడ్డారు. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గురువారం మధ్యాహ్నం 12:00 గంటలకు ఖమ్మం చేరుకోనున్నారని తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు తాతా ప్రసాద్, హనుమంతరావు, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 27న దిశ సమావేశం

- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ముద్ర, ఖమ్మం:**

ఫిబ్రవరి 27న శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 27న జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు అందరూ హాజరు కావాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతం

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. బుధవారం ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలో (ద్వితీయ బాషా తెలుగు, హిందీ. సంస్కృతం) ఒకేషనల్ పరీక్షలకు 6901 విద్యార్థులకు గాను 6638 మంది విద్యార్థులు హాజరు అయ్యారని జిల్లా నోడల్ అధికారి సి.రమణి తెలిపారు. 263 మంది విద్యార్థులు గైరాజరయ్యారని చెప్పారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయని తెలిపారు.



# ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలి

- ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు. బుధవారం ఆలేరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలేరు లో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంతమంది హాజరయ్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది పనితీరును పరిశీలించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలవి ప్రజా వ్యతిరేక విధానాలే

**ముద్ర, చిట్యాల:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయిని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో స్థానిక కా, మేకల లింగయ్య స్మారక భవనంలో బుధవారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్చి 1 నుండి 20 వరకు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. అరూరి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా,లడే రాములు, కల్లూరి కుమార స్వామి,కందగట్ల గణేష్, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## ఆలయ కమిటీ ఎన్నిక

**ముద్ర , మోత్కూర్:**

స్వయంభూ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం రాముని బండ జామచెట్ల బావి కొండాపురం, నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బీసు భాషాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ నీలయాక స్వామి ముదిరాజ్, కోశాధికారిగా మర్రి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా శ్రీ మొలకల మధు, బీసు రాంబాబు, బీసు రవి , దబ్బటి శ్రీనివాస్, మరియు సహాయ కార్యదర్శులుగా బీసు మల్లేష్, మన్నె నాగార్జున ,సహాయ కోశాధికారి మన్నె నవీన్, సంయుక్త కార్యదర్శి బట్టు నరేష్, కల్వల రాము, మర్రి మధు, మన్నే బాలకృష్ణ ప్రచార కార్యదర్శులుగా బీసు రంజిత్ కుమార్, సారగండ్ల జగన్నాథం, మర్రి కిరణ్ ,మన్నె వెంకటేష్, కార్యవర్గ సభ్యులు మన్నె పాండు, బీసు రాకేష్,బీసు రాము, పసుల చంద్రయ్య , బాలగాని కృష్ణ, బీసు శ్రీనివాసు,నీల యాకయ్య, బట్టు రాజశేఖర్ ,నీల కరుణాకర్, బీసు మత్స్యగిరి, మన్నె నాగార్జున, ఆరె సోమరాజు ,గౌరవ సలహాదారులుగా శ్రీ బీసు శ్రీకాంత్ గౌడ్ (కౌన్సిలర్), మన్నె అంజయ్య, బీసు సత్తయ్య తండ్రి రామస్వామి, బీసు భాషా, బీసు మల్లికార్జున,గనగాని కృష్ణ, దబ్బటి రమేష్ ,మొలకల రమేష్ ,మర్రి వెంకన్న,మన్నె సత్యనారాయణ,గణగాని నగేష్,బీసు ప్రశాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముందుగా ఆలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తను ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ మాజీ అధ్యక్షులు మొలకల మధు మరియు మాజీ ప్రధాన కార్యదర్శి గణగాని నాగేష్ లకు వీడ్కోలు సన్మానం చేసిన తదుపరి నూతన మోత్కూర్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ శ్రీ బీసు శ్రీకాంత్ గౌడ్ కు దేవస్థాన నూతన కమిటీ తరఫున ఆత్మీయ సన్మానం చేశారు.



# తుర్కపల్లిలో టీఆర్‌పీ జెండా ఆవిష్కరణ

**ముద్ర, తుర్కపల్లి:**



తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ సభ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న పాల్గొని ప్రభుత్వ విధానాలపై ఘాటు వ్యాఖ్యలు చేయడంతో పాటు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా టీఆర్‌పీలో చేరడం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. సభలో మాట్లాడిన మల్లన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర ప్రశ్నలు సంధించారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రాజకీయాల్లో సామాజిక వర్గాల ప్రాతినిధ్యంపై మాట్లాడుతూ, బీసీలకు తమ సొంత రాజకీయ వేదికగా టీఆర్‌పీ నిలుస్తుందని తెలిపారు. తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు వాసాలమర్రి, కొండాపూర్, వీరారెడ్డిపల్లి, నాగాయపల్లి, గోపాలపురం గ్రామాలలో టీఆర్‌పీ జెండాలను ఆవిష్కరించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
గురువారం 26.02.2026
www.mudranews.in | @mudranews



**దేశంలో టాప్ 6 లీడర్**

అరవింద్ కేజ్రీవాల్



ఢిల్లీ ముఖ్యమంత్రిగా విద్య, ఆరోగ్య రంగాల్లో సంస్కరణలు చేపట్టారు. ప్రత్యామ్నాయ రాజకీయాలకు ప్రతీకగా నిలిచారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**- మొదటి రోజు 99.42 శాతం హాజరు**

**- పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ**





**ముద్ర ప్రతినిధి మెదక్:** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 6,660 కు 6,622 విద్యార్థులు హాజరు కాగా 38 మంది గైర్హాజరయ్యారు. 99.42శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మండల కేంద్రం కొల్చారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలపై ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌక ర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. విద్యా ర్థులు ఆందోళనకు గురికాకుండా ప్రశాం త వాతావరణంలో పరీక్షలు రాసేం దుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రా ల వద్ద పోలీస్ బందోబస్తును పటిష్ఠంగా ఏర్పాటు చేశామని చెప్పారు. గుంపులు ఏర్పడకుండా చూడాల న్నారు. సెల్‌ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరిక రాలను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించ వద్దని ఆదేశించారు. విద్యార్థులకు తాగు నీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

## 10 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం

**- మంత్రి దామోదర్ రాజ నర్సింహ**



**సంగారెడ్డి, ముద్ర ప్రతినిధి:**

ఆరోగ్య శాఖలో రెండు సంవత్సరాల్లో సుమారు 10 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అభివృద్ధి అంటే కేవలం అద్దాల మేడలు, బహుళ అంతస్తుల భవనాలు కాదన్నారు. హాస్పిటళ్లు అంటే కేవలం పేపర్ల మీద జీవోలు ఇచ్చి,స్లాబులు వేస్తే సరిపోదని పేర్కొన్నారు.

## సిద్దిపేట మున్సిపల్ లో అవినీతి రాజ్యమేలుతుంది

**సిద్దిపేట, ముద్ర ప్రతినిధి:**



సిద్దిపేట మున్సిపల్ లో అవినీతి రాజ్యమేలుతుందని సామాజిక కార్యకర్త గాధగోని చక్రధర్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిధుల గోల్ మాల్ పై మున్సిపల్ చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు పై చర్యలు తీసుకోవాలని, అవినీతిపై ఏసీబీ విచారణ జరపాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రూ.7.5 లక్షల గోల్ మాల్ పై ఏసీబీ విచారణ జరిగి మూడు నెలలు గడుస్తున్నా చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. మున్సిపల్ బాక్స్ టెండర్ ల పేరిట మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ధనాన్ని దారి మళ్లించారని విమర్శించారు.

## మెదక్ కు పదో తరగతి పరీక్షల మూల్యాంకన కేంద్రం

**ముద్ర ప్రతినిధి, మెదక్:**



మెదక్ జిల్లాకు ఈ విద్యా సంవత్సరానికి పదో తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకన కేంద్రం కేటాయించినట్లు డిఈఓ ఏ. విజయ తెలిపారు. బుధవారం రాష్ట్ర పరీక్షల విభాగం నుంచి మెదక్ జిల్లాలో పదో తరగతి మూల్యాంకన కేంద్రానికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. మెదక్ జిల్లాకు తొలిసారిగా పదో తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకన కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. మూల్యాం కన ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలోని ఉపాధ్యాయులందరూ సమష్టి కృషితో సహకరించాలని కోరారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**సంగారెడ్డి, ముద్ర ప్రతినిధి:**



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో కలెక్టర్ ప్రావీణ్య బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహిన్ జూనియర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరు, పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలపై ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయంపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకత, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్ లు. అధికారులు ఉన్నారు.

**96.90 హాజరు శాతం నమోదు..**

జిల్లాలో మొదటి రోజు ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు. మొత్తం 18,179 మంది విద్యార్థులకు గాను 17,616 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలి పారు. వీరిలో జనరల్ కోర్సుకు చెందిన 16,438 మంది, వృత్తి (వొకేషనల్) కోర్సుకు చెందిన 1,178 మంది విద్యార్థులు ఉన్నట్లు చెప్పారు. మొత్తం 563 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. అందులో జనరల్ కోర్సుకు చెందిన 414 మంది, వృత్తి కోర్సుకు చెందిన 149 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. మొత్తం హాజరు శాతం 96.90%గా నమోదైందన్నారు. మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్/ డీఐఈఓ రెండు పరీక్ష కేంద్రా లను, డీఈసీ సభ్యులు 11, హెచ్‌పీసీ సభ్యు లు 4, ఫ్లయింగ్ స్క్వాడ్లు 11, సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాలను తనిఖీ చేసినట్లు గోవింద్ రామ్ తెలిపారు.

# మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి

**- సిద్దిపేట కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట, ముద్ర ప్రతినిధి:** పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనంలో తప్పకుండా మెనూ పాటించాలని కలెక్టర్ హైమావతి ఆదేశించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. అన్నం, గుడ్డు కూర, ఆలుగడ్డ టమాట కూరలను పరిశీలించారు. బిర్యానీ అన్నం నాణ్యత సరిగా లేదని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటలు నాణ్యతగా, రుచికరంగా వండాలని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో కూరగాయలను, వంట సరుకులను పరిశీలించారు. నాణ్యమైన సరుకులనే వాడాలని, కాలం చెల్లిన పదార్థాలను వాడవద్దన్నారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు. వంటకు, రిజిస్టర్ లోని సరుకులకు పొంతనలేదని ఎస్ఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిఈఓను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం, వసతి విషయంలో రాజీ పడవద్దని ఆదేశించారు. విద్యాలయంలో మరుగుదొడ్ల చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రహరీపై సోలార్ ఫినిషింగ్ ఉండే విధంగా చూడాలని ఎస్ఓ ను ఆదేశించారు.

# చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలి

**- సిపీఎం ఆధ్వర్యంలో నిరసన**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ డిమాండ్ చేశారు. బుధవారం చిన్నారి మరణానికి నిరసనగా సీపీఎం మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోస్టాఫీసు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాప చావుకు కారణమైన పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. బీసీ కులాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె. మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, యశోద, కమల, దుర్గ, యశోద, కవిత, షౌకత్, కిష్టయ్య, యాదగిరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ హుండీ లెక్కింపు



**సిద్దిపేట, ముద్ర ప్రతినిధి:** జిల్లాలోని నారాయణరావుపేట శ్రీ బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయ హుండీ ఆదాయం రూ.5,93,453 వచ్చినట్లు దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ విజయ లక్ష్మి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన వేలం పాట, అన్నదానం హుండీ, కట్నాలు, ప్రసాదాల ద్వారా ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఈ ఆదాయాన్ని దేవాదాయ శాఖ బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ బాగన్నగారి కరుణాకర్ ముదిరాజ్ , ఏఎస్ఐ కిష్టయ్య, ఈవో శ్రీధర్ రెడ్డి, ఆలయ పూజారి సీతారామ శర్మ, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

**- విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్తున్న ఉపాధ్యాయులు**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా జిల్లాలోని రాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతి రోజు రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు పాఠశాల పరిధిలోని విద్యార్థుల ఇళ్లను సందర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్, ఉపాధ్యాయలు యాదగిరి, సాయిలు తదితరులు పాఠశాల పరిధిలోపి తిమ్మక్కపల్లి, తిమ్మక్కపల్లి తండాల్లోని విద్యార్థుల ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం, ప్రత్యేకమైన గది ఉండేలా తల్లిదండ్రులను ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల వద్ద చదివేందుకు ప్రత్యేక టైం టేబుల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రుల సహకారంతో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

## రజక కుటుంబంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మ్యాతరి బాల్ రాజ్**




**సంగారెడ్డి, ముద్ర ప్రతినిధి:** రజక కుటుంబంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ పుల్కల్ మండలం అధ్యక్షుడు మ్యాతరి బాల్ రాజ్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబం పై దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందిన ఘటనపై సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల్ రాజ్ఎ న మాట్లాడుతూ బహుజనుల, దళితులు, గిరిజనుల మీద వరుసగా దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం చూసి చూడనట్టుగా నిమ్మకు నీరెత్తినట్టుగా ప్రవేశిస్తున్నదన్నారు. పాపను హత్య చేసిన తుకారం శ్రీనివాస్ రెడ్డి దౌర్జన్యం అగ్రకులానికి చెందిన పాలనగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బలహీన వర్గాలతో ఓట్లతో అధికారంలోకి వచ్చిన వాళ్ల ఓట్లు తీసుకోవడానికి మాత్రమేనా అని ప్రశ్నించారు. ఆ వర్గాల మీద దాడులు జరిగినప్పుడు ఆ పసిపిల్లలను హత్య చేసినటువంటి వారిని పట్టించుకోకుండా అరెస్టు చేయకపోవడం దుర్మార్గమైనటువంటి పాలన అన్నారు. సంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున ధర్నా చేయకముందే వాళ్లపై చర్యలు తీసుకొని వెంటనే వాళ్లను అరెస్టు చేయాలన్నారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. పసిపిల్లను కోల్పోయిన కుటుంబం ఉందో వారికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో దళితులు బీసీలు గిరిజనులు బహుజనులు అందరూ కలసి పెద్ద ఎత్తున సంగారెడ్డిలో నిరసన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు వెంకటేశం, సెక్రటరీ దత్తు, యూత్ అధ్యక్షులు ప్రసాద్ దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్లె సంజీవయ్య, పుల్కల్ మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మ్యాతరీ బాల్ రాజ్ నాయకులు వేణుగోపాల్త, తలారి అంజయ్య, మరి లింగయ్య, నందు ఇందూరి మోహన్, ఎర్రోళ్ల పోచయ్య, బోయిని శ్రీనివాస్, ప్రభాకర్, రాజుచ పాండు శేషాద్రి, కరుణాకర్, నదొడ్డి ప్రభు, మల్లేశం, భూమయ్య, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
26.02.2026 గురువారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**దేశంలో టాప్ 7 లీడర్ : యోగి ఆదిత్యనాథ్**



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా కఠిన పరిపాలనకు ప్రసిద్ధి. శాంతి భద్రతల విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటారు.

# పట్టణ పేదలకు గుడ్ న్యూస్

- - ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఫిక్స్
- - మొదలైన ఫీల్డ్ సర్వే



ఫొటో: ఇందిరమ్మ ఇల్లు

ముద్ర, తెలంగాణ బ్యూరో:
హైదరాబాద్ నగరంలోని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. పలువురు పేదలు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా.. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సర్వే నిర్వహిస్తున్నారు. ఉగాది నాటికి లబ్ధిదారులను ఎంపిక చేసి పత్రాలు ఇవ్వాలని భావిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని పేదలకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేసేందుకు రెడీ అయింది. ఉగాదిలోపు నగరంలో లబ్ధిదారులకు ఇండ్ల మంజూరుకు సంబంధించిన పత్రాలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు అర్హుల లబ్ధిదారుల జాబితాను ఖరారు చేసి మంజూరు పత్రాలు అందించేందుకు సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. హైదరాబాద్ పరిధిలోని 3 కార్పొరేషన్ల పరిధిలో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ ప్రాంతాల నుంచి భారీగా దరఖాస్తులు రావడంతో అధికారులు ఇప్పటికే ఫీల్డ్ సర్వే చేపట్టారు. సొంత స్థలాలు ఉన్నా.. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు నిర్మించుకోలేని పేదలకు తొలి విడతలో ఇళ్ల మంజూరు పత్రాలు అందించనున్నారు. ఆదాయ పరిమితి, భూ యాజమాన్య పత్రాలు, కుటుంబ పరిస్థితులు వంటి అంశాల ఆధారంగా లబ్ధిదారులను నిర్ణయిస్తారు. గ్రేటర్ పరిధిలో మొత్తంగా సుమారు 12 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో ఇప్పటివరకు 18 వేల మందిని అర్హులుగా గుర్తించినట్లు వివరించారు. కాగా, ఈ అప్లికేషన్లను అధికారులు మరోసారి రీ వెరిఫికేషన్ చేయనున్నారు. ఈ ప్రక్రియను వారంలోగా పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

**మురికి వాడల్లో మోడల్ కాలనీలు..**

ఇక మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీల నిర్మాణాలకు సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. స్థలాల సేకరణ ప్రక్రియపై ఇటీవల మంత్రులు అధికారులతో చర్చించారు. వారు ఉంటున్న ప్రాంతాల్లోనే 5 నుంచి 10 అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. నగరానికి దూరంగా ఇళ్లను కేటాయిస్తే వారి జీవనోపాధి దెబ్బతింటుందనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్లకు అదనంగా మరో నగరంలోని మరో 28 వేల మంది పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇవ్వాలని భావిస్తున్నారు. దాంతో పాటుగా గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు కూడా పథకాన్ని వర్తింపజేయనున్నారు. నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయి ఇప్పుడు మళ్లీ మొదలుపెడితే హౌసింగ్ కార్పొరేషన్ నుంచి రూ. 5 లక్షల సాయం అందించనున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం శరవేగంగా అమలవుతోంది. ఇప్పటివరకు 3 లక్షల ఇళ్లు మంజూరు చేయగా.. 2.50 లక్షల మంది లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించారు. వచ్చే నెలాఖరు నాటికి లక్ష ఇండ్లు పూర్తి చేయాలని అధికారులు టార్గెట్‌గా పెట్టుకున్నారు.



## విజ్ఞానాన్ని ఆచరణలో చూపించే వేదికే సైన్స్ ఎక్స్పో

- TUWJ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

ముద్ర, హైదరాబాద్:

పుస్తకాల్లో నేర్చుకున్న విజ్ఞానాన్ని విద్యార్థులు ఆచరణలో చూపించే అద్భుత వేదికే వైజ్ఞానిక ప్రదర్శన అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(TUWJ) రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని సాయి జీడిఆర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉడాన్2k26 వైజ్ఞానిక ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని, పరిశోధన సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు సైన్స్పై ఆసక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల ముందు మాట్లాడే నైపుణ్యం వస్తుందని చెప్పారు. సమాజానికి ప్రయోజనం చేకూర్చాలనే కొత్త ఆలోచనలు పెరగడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాదు, విద్యార్థుల భవిష్యత్తు ఆవిష్కరణలకు మొదటి అడుగు అని విరాహత్ అలీ పేర్కొన్నారు. సైన్స్ అంటే మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, ప్రకృతిని అధ్యయనం చేయడమేనని తెలిపారు. సైన్స్ అనేది ఎక్కడో లేదని, అది మన దైనందిన జీవితంలో ప్రతి క్షణం భాగమై ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీస్తున్న సాయి జీడీఆర్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి.సోమేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మా కంపెనీలో భాగస్వాములుకండి

- సింగరేణికి బ్రెజిల్ లో లిథియం మైనింగ్ ఆహ్వానం
- సింగరేణి సీఎండీతో సిబిఎల్ కంపెనీ ప్రతినిధుల భేటీ

ముద్ర, తెలంగాణ బ్యూరో:

తాము చేపట్టిన లిథియం మైనింగ్ లో సింగరేణి సంస్థ భాగస్వామిగా చేరాలని కోరుతూ బ్రెజిల్ దేశానికి చెందిన ప్రముఖ సీబీఎల్ సంస్థ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతిని కోరింది. బుధవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సీఎండీని కలిసిన సీబీఎల్ (కంపాన్హియా బ్రసిలీరా డి లిటియో) బోర్డు డైరెక్టర్ డేనియల్ లెమే, సిబిఎల్ సీఈవో వినీసియస్ అల్వారెంగా తమ కంపెనీ వివరాలు వివరించారు. బ్రెజిల్ దేశంలో ఇప్పటికే తాము లిథియం మైనింగ్ చేపట్టామని తెలిపారు. సింగరేణి సంస్థ కీలక ఖనిజాల పట్ల ఆసక్తితో ఉన్న నేపథ్యంలో తమ కంపెనీలో భాగస్వామిగా చేరినట్లయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు వివరించారు. తాము సింగరేణి తో పాటు దేశంలోని ప్రముఖ కంపెనీలను కూడా సంప్రదిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేడు ప్రపంచంలో లిథియం కీలక ఖనిజానికి ఉన్న ప్రాధాన్యత, వ్యాపార కోణంలో ఉన్న లాభదాయకత గురించి వివరించారు. కాగా సింగరేణి సంస్థకు సంబంధించిన వివరాలను డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు, పర్సనల్, ఫైనాన్స్ డైరెక్టర్ గౌతమ్ పోట్రు వివరించారు. బ్రెజిల్ దేశంలో కీలక ఖనిజ అవకాశాలను, లాభదాయకత తదితర అంశాలను తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని సింగరేణి ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

## గ్రేటర్ విశాఖపై కూటమి.. టార్గెట్ ఫిక్స్!

ముద్ర న్యూస్:

సాధారణంగా ఉత్తరాంధ్ర అంటే తెలుగుదేశం పార్టీ అధిపత్యముంటుంది. ఒకటి రెండు సార్లు తప్పించి ఆ పార్టీదే హవా. విశాఖ నగరం గురించి చెప్పనవసరం లేదు. తెలుగు దేశం పార్టీకి ఆ నగరం కంచుకోట. కానీ ఒక విషయంలో మాత్రం తీరని లోటు. గ్రేటర్ విశాఖపట్నం మాత్రం ఆ పార్టీకి చిక్కలేదు. అప్పుడెప్పుడో ఐదేళ్లపాటు మాత్రం ఆ పార్టీ గ్రేటర్ విశాఖ ను ఏలింది. కానీ తరువాత మాత్రం చిక్కలేదు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ పదవిని స్వాధీనం చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిచి గ్రేటర్ పీఠాన్ని దక్కించుకోవాలని చూస్తోంది. అయితే టిడిపి తో పాటు మిత్రపక్షాలైన జనసేన, బిజెపి సైతం విశాఖపట్నం పీఠాన్ని ఆశిస్తున్నాయి. ఆ దిశగా పావులు కదుపుతున్నాయి.

**అతిపెద్ద కార్పొరేషన్..**

రాష్ట్రంలోనే అతిపెద్ద కార్పొరేషన్ విశాఖపట్నం. 98 డివిజన్లతో గ్రేటర్ విశాఖ ఉంది. అయితే శివారు ప్రాంతాలను కలుపుతూ 150 డివిజన్లుగా మార్చాలన్న ఆలోచన ఉంది. ముఖ్యంగా భీమిలి, అనకాపల్లిలోని గ్రామీణ మండలాలను కూడా కలుపుతారని ఎప్పటినుంచో టాక్ ఉంది. ఇవన్నీ జీవీఎంసీలో కలిస్తే మరో 25 డివిజన్లు పెరుగుతాయి. జీవీఎంసీని 150 వార్డులుగా పెంచాలన్నది కూటమి ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అయితే ఈ డివిజన్ల చేర్పుల ప్రక్రియ అంత ఈజీగా తేలేలా లేదు. మరో ఆరు నెలల సమయం పట్టే అవకాశం ఉంది.

**ఎవరికివారుగా..**

ఇటీవల అవిశ్వాసం పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ పదవిని అందుకుంది టిడిపి. మరోసారి ఆ పదవిని చేజిక్కించుకోవడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు జీవీఎంసీ మేయర్ పీఠం కోసం కూటమిలో అప్పుడే చర్చ ప్రారంభం అయింది. విశాఖ తొలి మేయర్ పీఠం బిజెపి దక్కించుకుంది. 1987లో టిడిపి గెలిచింది. 1995, 2005,2007 లో వరుసగా మూడుసార్లు కాంగ్రెస్ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 2021 లో జరిగిన ఎన్నికల్లో మాత్రం వైసిపి మేయర్ పిఠాన్ని దక్కించుకుంది. నాలుగేళ్లపాటు మేయర్ గా వైసీపీకి చెందిన హరి వెంకట కుమారి కొనసాగారు. గత ఏడాది ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుంచి దించేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీనివాస్ రావు మేయర్ అయ్యారు. ఏడాది మార్పుతో జీవీఎంసీ పాలకవర్గం పదవీకాలం పూర్తి కానుంది.

**యాదవ సామాజిక వర్గం డిమాండ్..**

విశాఖ నగరంలో యాదవ సామాజిక వర్గం అధికం. ఆ సామాజిక వర్గం వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక కోణంలోనే యాదవ వర్గానికి చెందిన హరి కుమారిని నియమించింది. అయితే ఇప్పుడు ఆమెను తొలగించి శ్రీనివాస రావు అయ్యారు మేయర్ గా. ఈసారి మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారికి మేయర్ పదవి కట్ట పెట్టాలన్న డిమాండ్ టిడిపి నుంచి వినిపిస్తోంది. ఇంకోవైపు కాపులు, మత్స్యకారులు, నాగవంశీయులు కూడా మేయర్ పీఠానికి పోటీ పడుతున్నారు.. జనసేన సైతం ఇక్కడ మేయర్ పీఠాన్ని ఆశిస్తోంది. బిజెపికి సైతం విశాఖ నగరంలో బలం ఉంది. దీంతో మేయర్ పదవిని రెండున్నర ఏళ్ల పాటు పంచాలని.. డిప్యూటీ మేయర్ పదవులను మూడు పార్టీలు సమానంగా పంచుకోవాలని ప్రతిపాదనలు వస్తున్నాయి. చూడాలి గ్రేటర్ విషయంలో కూటమి ఎలా ముందుకు వెళ్తుందో..


## తెలంగాణలో అరెస్టుల పర్వం నడుస్తోంది

- కాంగ్రెస్ సర్కార్ అభివృద్ధిని మరచి అక్రమ కేసులపై దృష్టి పెట్టింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను దోషులుగా చూస్తోంది
- కౌశిక్ రెడ్డిపై పోలీసుల నిరాధార ఆరోపణలు
- ఈ కేసును సీఐడీకి ఎందుకు ఇస్తున్నారు..?
- బాల్క సుమన్‌ను ఎందుకు కస్టడీ కోరుతున్నారు..?
- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



ముద్ర, తెలంగాణ బ్యూరో:

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అరెస్టుల పర్వం నడుస్తోందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. అభివృద్ధిని మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులపై దృష్టి పెట్టిందని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను దోషులుగా చూస్తోందని ఆరోపించారు. పాడి కౌశిక్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా వీణవంక సమ్మక్కసారలమ్మ జాతరలో ప్రొటోకాల్ అడిగారన్నారు. ప్రొటోకాల్ ఉల్లంఘించడంతో పాటు ఆయనపై పోలీసులు నిరాధార ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ మత మార్పిడులకు పాల్పడుతున్నారని కౌశిక్ రెడ్డి ఎక్కడా అనలేదన్నారు. ఐపీఎస్ అధికారుల సంఘం చేసిన ఆరోపణలను కౌశిక్ రెడ్డి అప్పుడే ఖండించారని తెలిపారు. ఈ కేసును సీఐడీకి ఎందుకు ఇస్తున్నారని.. ఈ కేసులో స్కాం ఉన్నదా.. దొంగతనం ఉన్నదా? అని ప్రశ్నించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఎందుకు కస్టడీ కావాలని అడుగుతున్నారని ప్రశ్నించారు. డీజీపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించవద్దని సూచించారు.
ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తన క్యాంపు ఆఫీస్ నుంచి తాను వీణవంకకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. తమ తల్లిదండ్రులను హౌస్ అరెస్టు చేశారని.. తన మైనర్ బిడ్డను పోలీసులు గుంజుకుని వెళ్లారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ సీపీ తనను ఇబ్బందులు పెట్టారని అన్నారు. తాను ముస్లింలను తిట్టానని కాంగ్రెస్ వాళ్లు అసత్య ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తాను 50 మందితో వెళ్లినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. మరోవైపు.. సీఐడీని పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని.. అక్కడి సీసీ టీవీ ఫుటేజ్‌ను బయటకు తీయాలన్నారు. పోలీసులతో కుమ్మక్కై సీఐడీ విచారణ చేస్తున్నారని.. రేవంత్‌రెడ్డి స్క్రిప్ట్ ఏం ఇస్తే అదే చేస్తారా అని నిలదీశారు. వచ్చే మూడేళ్లలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని.. ఎవరినీ విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. కరీంనగర్ సీపీ, హుజూరాబాద్ ఏసీపీ, జమ్మికుంట సీఐని సస్పెండ్ చేసే వరకూ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.



## కార్పొరేట్ కు ధీటుగా వైద్య సేవలు

- మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి, ముద్ర ప్రతినిధి:

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని టోలి చౌక్ లో SAP కిడ్నీ extension సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడారు. ఆధునికంగా ఏర్పాటు చేసిన కిడ్నీ సెంటర్ నిర్వాహకులను మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు.
ప్రభుత్వ దవాఖానాల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. బుధవారం హైదరాబద్ లోని టోలి చౌక్ లోగల సాప్ ఎక్ష్ టెన్షన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడారు. ఆధునికంగా ఏర్పాటు చేసిన కిడ్నీ సెంటర్ నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రతి 30 కిలోమీటర్ల పరిధిలో కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ సెంటర్లను ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోసాప్ ఆసుపత్రి చైర్మన్ నియాజ్ ఖాన్, ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డా.షోయబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను వేగంగా అభివృద్ధి చేయాలి

- రెండో విడత 14 చెరువుల అభివృద్ధికి సన్నాహం
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

ముద్ర, హైదరాబాద్:



నగరంలో చెరువులను వేగంగా అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. రామచంద్రాపురం లోని గంగారం చెరువుతో పాటు.. ఈర్ల చెరువును హైడ్రా కమిషనర్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హైడ్రా రెండో విడత చేపడుతున్న14 చెరువుల్లో లో ఈ రెండు చెరువులు కూడా ఉన్నాయి. వరద కాలువ ద్వారానే కాకుండా... నేరుగా మురుగు వివిధ ప్రాంతాల్లో చెరువులోకి ప్రవేశించడం, గుర్రపు డెక్కతో చెరువులు దుర్గంధభరితంగా మారడానికి గల కారణాలను పరిశీలించారు. చెరువుల్లోకి నేరుగా మురుగు నీరు చేరకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచెరువులలో మురుగు నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి ఎక్కడా తగ్గకుండా చూడాలన్నారు. మురుగు కాలువలన్నిటినీ అనుసంధానం చేసి ఎస్‌టీపీ (మురుగునీటి శుద్ధి కేంద్రం) వద్ద ట్రీట్ అయిన తర్వాతే చెరువులోకి చేరేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**ఎఫ్‌టీఎల్ తగ్గొద్దు..**

గంగారం చెరువు 111 ఎకరాల మేర విస్తరించి ఉంది. అలాగే ఈర్ల చెరువు 32 ఎకరాల వరకూ ఉంది. ఈ చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలు ఎట్టి పరిస్థతుల్లోనూ తగ్గొద్దని అధికారులను ఆదేశించారు. బఫర్ జోన్‌తో పాటు.. చెరువుల వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కూడా కాపాడాలని సూచించారు. పార్కులు, పిల్లల ప్లే ఏరియాలు, అన్ని వయసులవారు సేద దీరేలా సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుచుట్టూ ఎత్తుగా పెరిగి నీడనిచ్చే చెట్లను కూడా పెంచేందుకు అవసరమైన స్థలం ఉండేలా చూడాలని సూచించారు. చెరువుల్లోకి మురుగు నీరు నేరుగా చేరకుండా ఎస్‌టీపీలు ఏర్పాటుకు, మురుగు నీరు సెడిమెంటేషన్ పాండ్ నిర్మాణానికి అవసరమైన స్థలం ఉండేలా చూసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్లపాపయ్య తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
26.02.2026 గురువారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews


దేశంలో టాప్ 3 లీడర్ : అమిత్ షా

కేంద్ర హోంమంత్రిగా భద్రతా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు. బీజేపీని దేశవ్యాప్తంగా విస్తరించడంలో కీలక పాత్ర వహించారు.



# తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు

- ఆధునిక సౌకర్యాలతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణాలు
- అద్దె భవనాలు, శిథిలావస్థదశలో ఉన్న భవనాల స్థానంలో కొత్తవి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**



రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు.అలాగే రెండవ విడతలో శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి డిజైన్లకు తుదిరూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో కొనసాగుతోన్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు ఎన్ని..? శిథిలావస్థ దశ, పాలనకు అనువుగా లేని భవనాల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదన్నారు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతో పాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందన్న మంత్రి... కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. ప్రజలకు దూరంగా కలక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికివదిలేశారని విమర్శించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్‌మల్కాజిగిరి, పఠాన్ చెరువులలో భవనాలకు శంకుస్థాపన పూర్తయ్యిందని, గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉండి మరికొద్ది నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునీకీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.



# మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తెలంగాణ

- సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలకు రూపకల్పన
- అడోబ్ సీఈవోతో సీఎం రేవంత్ రెడ్డి

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణను మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలని, ఇందుకు కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్ 2047 విజన్ బోర్డ్ సభ్యులు శంతను నారాయణ్ మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. గ్లోబల్ ట్రెండ్స్, అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యలపై ఈ సందర్భంగా సీఎంతో శంతను నారాయణ్ చర్చించారు. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, స్కిల్లింగ్ అండ్ రీస్కిల్లింగ్‌కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎకానమీపై ఏఐ రెవల్యూషన్ ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐని సమర్ధవంతంగా వినియోగించుకునే అంశాలపై శంతను నారాయణ్‌తో సీఎం చర్చించారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత సహకరించాలని సీఎం కోరారు.




# సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు

**ముద్ర, వనపర్తి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కొల్లాపూర్ నియోజకవర్గం పరిధి వీపన్ గండ్ల మండలానికి సంబంధించిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం ప్రారంభించక పోవడానికి గల కారణాలను వ్యక్తిగతంగా తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇళ్ల నిర్మాణం ఆలస్యం అవుతున్నట్లయితే, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు కల్పించి వారికి సహకరించాలని మంత్రి స్పష్టం చేశారు. లబ్ధిదారులు అధిక వడ్డీ రుణాలు లేదా అప్పులు చేయకుండా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం, నిర్ణయించిన ఆర్థికసాయంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా వీపనగండ్ల మండల పరిధిలో ఆయా గ్రామాల్లో రైతుల భూ సమస్యలపై వచ్చిన అర్జీలపై మంత్రి సమీక్షించారు. వీపనగండ్ల గ్రామానికి సంబంధించి సర్వే నెంబర్లు 389, 399, 400, 588, 589 లలో రెండు వర్గాల మధ్య ఉన్న భూ సమస్యను పరిశీలించి, పరిష్కరించి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. రైతులపై ఫిర్యాదులపై తహసిల్దార్లు క్షేత్రస్థాయికి వెళ్లి వెరిఫై చేసి సమస్య పరిష్కారం దిశగా మార్గం చూపాలన్నారు. రాబోయే 15 రోజుల్లో రైతుల అర్జీలు అన్నిటిని పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు ఏ స్థాయి వారైనా సరే చట్ట విరుద్ధంగా పనిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఆర్డీవో సు

# కాళేశ్వరంపై విచారణ రేపటికి వాయిదా

- పీసీ ఘోష్ నివేదిక రద్దు పిటీషన్ పై విచారణ చేపట్టిన హైకోర్టు
- కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ చట్టం ప్రకారం ఘోష్ నివేదిక చెల్లదు
- హైకోర్టును నివేదించిన హరీశ్ రావు తరపు న్యాయవాది

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక రద్దు కోరుతూ దాఖలైన పిటీషన్ పై విచారణ రేపటికి వాయిదా పడింది. ఈ నివేదికను రద్దు చేయాలంటూ గతంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సబర్వాల్, మాజీ సీఎస్ ఎస్కే జోషి పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. విచారణ సందర్భంగా హరీశ్‌రావు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పరిధి దాటి వ్యవహరించిందని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ చట్టం ప్రకారం పీసీ ఘోష్ నివేదిక చెల్లదని విన్నవించారు. మేడిగడ్డ పిల్లర్ కుంగిపోతే ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిందన్న ఆయన ఏం జరిగిందో నివేదిక ఇవ్వాల్సిన బాధ్యత మాత్రమే కమిషన్‌పై ఉంటుందని వాదించారు. కమిషన్ తన పరిధి దాటి నివేదిక ఇచ్చిందని ఆరోపించారు. అందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక చెల్లదని వాదించారు. సుందరం వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. కాగా కేసీఆర్ తరపున న్యాయవాది శేషాద్రి నాయుడు రేపు వాదనలు వినిపించనున్నారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

- ప్రజలు, అధికారులకు మంత్రి తుమ్మల సూచన
- రైతుల ఉత్పత్తులకు నష్టం కలగకుండా సంరక్షణ చర్యలు
- రైతులకు అవసరమైన సహాయ సాకారాలు

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**



రాష్ట్రంలో కురుస్తోన్న అకాల వర్షాలతో వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో రైతుల ఉత్పత్తులకు నష్టం కలగకుండా సంరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వర్షాలకు రైతులూ అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి... అన్నదాతలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ప్రజలు, అధికారులను ఉద్దేశించి ప్రకటన విడుదల చేశారు.

ప్రస్తుతం వ్యవసాయ ఉత్పత్తుల రాకపోకలు అధికంగా కొనసాగుతున్న దృష్ట్యా, ఆకస్మిక వాతావరణ మార్పులు, అధిక తేమ, పురుగు సమస్యలు, అగ్ని ప్రమాదాలు, ఇతర అనుకోని పరిస్థితులతో మౌలిక సదుపాయాల పరంగా తాత్కాలిక నిల్వ కోసం తగినంత గోదాములు సురక్షిత ప్రదేశాలు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు తగినంత టార్పాలిన్లు ఉచితంగా అందించాలని సూచించారు. ఉత్పత్తులను నేరుగా నేలపై నిల్వ చేయకుండా చెక్క పలకలు లేదా ఎత్తైన వేదికలను వినియోగించాలని సూచించారు. మార్కెట్ షెడ్లు, గోదాముల పైకప్పులు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించి లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతు చేయాలని ఆదేశించారు. వర్షం లేదా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడిన వెంటనే నిల్వలను కవర్డ్ ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రతిరోజు వాతావరణ సూచనలను గమనించి రైతులు, వ్యాపారులకు సమాచారం అందించడంతో పాటు, మాన్సూన్ ఆకస్మిక వర్షాల సమయంలో తక్షణ స్పందన చర్యలు తీసుకునేందుకు టార్పాలిన్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, పీక్ సీజన్‌లో మార్కెట్ సెక్రటరీలు స్వయంగా పర్యవేక్షణ చేయాలని మంత్రి సూచించారు. భద్రతా పరంగా రాత్రి సమయంలో తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని, నిల్వల రక్షణ కోసం భద్రతా సిబ్బందిని నియమించాలన్నారు. సాధ్యమైనచోట్ల సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల అవగాహన పెంపొందించేందుకు జాగ్రత్త సూచనలను మార్కెట్ యార్డులో స్పష్టంగా ప్రదర్శించాలని, మార్కెట్‌కు తీసుకు రావడానికి ముందు ఉత్పత్తులను బాగా ఎండ బెట్టడం, శుభ్రపరచడం, గ్రేడింగ్ చేయడంపై అవగాహన కల్పించాలన్నారు. తూకం, లేలం ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్ యార్డులకు తీసుకొచ్చిన పంట ఉత్పత్తులు వర్షానికి తడవకుండా టార్పలిన్ కవర్లు అందించినట్టు వివరించారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్..?

- మార్చి 13లోపు డిమాండ్లు పరిష్కరించాలి
- లేదంటే సమ్మె నోటీసు
- మార్చి 18 తర్వాత సమ్మె
- ప్రభుత్వానికి ఆర్టీసీ జేఏసీ అల్టీమేటం

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**




రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో మరోసారి సమ్మె సైరన్ మోగే అవకాశం కనిపిస్తోంది. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మరోసారి పోరుబాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు, న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టాలని నిర్ణయానికి వచ్చారు. ఏండ్ల నుంచి అమలుకు నోచుకోని సమస్యలపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించకపోవడంతో.. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, జీతాల పెంపు, పెండింగ్ బకాయిల విడుదల సహా పలు డిమాండ్లపై కార్మికులు పోరుబాటకు సిద్ధమవుతున్నారు. జేఏఆస్ ఆధ్వర్యంలో ఈ నెల 24న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద వేలాది మంది కార్మికులు ధర్నా చేశారు. మార్చి 13 తేదీలోపు డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె నోటీసు ఇవ్వటంతో పాటు మార్చి 18 తర్వాత స్ట్రైక్ చేస్తామని సర్కార్‌ను హెచ్చరించారు. కాగా కార్మికులు ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని గత కొన్నేళ్లుగా కోరుతున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కొత్త పే రివిజన్ కమిషన్ నివేదికను అమలు చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో నిలిపివేసిన డీఏలు, పీఎఫ్, ఇతర పెండింగ్ బకాయిలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని.. సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు, డ్రైవర్లు, కండక్టర్లపై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సర్కార్ నుంచి సానుకూల స్పందన రాకపోవటంతో సమ్మెకు వెళ్లాలని భావిస్తున్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. ఆర్టీసీ బస్సుల్లో నిత్యం ప్రయాణించే లక్షలాది మంది కార్మికులకు ఇబ్బందులు ఎదుర్కోక తప్పని పరిస్థితి నెలకొన్నది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, నిత్యం ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు వచ్చే సామాన్యులు తీవ్రంగా ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈలోపే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణ ఎప్ సెట్ పరీక్షపై కన్వీనర్ తో టిసాట్ స్పెషల్ లైవ్

**ముద్ర, శేరిలింగంపల్లి:**

మే నెలలో నిర్వహించే ఎప్ సెట్ పోటీ పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు టిసాట్ నెట్వర్క్ ఈ నెల 26న ప్రత్యేక లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎప్ సెట్ కన్వీనర్ కె.విజయ్ కుమార్ రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులకు పలు సలహాలుసూచనలు అందించనున్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఇంజినీరింగ్, అగ్రికల్చర్ కోర్సులలో చేరేందుకు తెలంగాణ ప్రభుత్వం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ మే 13, 14 తేదీల్లో నిర్వహించనుంది. కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు తోడ్పాటుగా టిసాట్ నెట్వర్క్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. టిసాట్ నిపుణ ఛానల్ లో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు జరిగే ఈ లైవ్ నిర్వహిస్తారు. విద్యార్థులు, తల్లిదండ్రులు 04023556037, 23553473 టోల్ ఫ్రీ నెం.1800 425 4038 నెంబర్లకు కాల్ చేయాలని టిసాట్ నెట్వర్క్ కోరింది. ఇప్పటికే ఎప్ సెట్ పరీక్ష కోసం టిసాట్ నెట్వర్క్ నాలుగు గంటల పాఠ్యంశాల ప్రసారాలను కొనసాగిస్తున్న విషయం పాఠకులకు విధితమే.

**చైల్డ్ సేఫ్టీపై ప్రత్యేక ప్రత్యక్ష ప్రసారం**

తెలంగాణ విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షణ, పోలీసు శాఖలో భాగమైన ఉమెన్ సేఫ్టీ వింగ్ సంయుక్తంగా 'చైల్డ్ సేఫ్టీ'పేరుతో గురువారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమం కొనసాగనుంది. పిల్లల రక్షణ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, పిల్లలకు ఇబ్బందులు ఎదురైతే ఎవరిని సంప్రదించాలి, విద్యార్థి దశలో ఎటువంటి విషయాల జోలికి వెళ్లకూడదు అనే తదితర ప్రధాన అంశాలపై విద్యార్థులను చైతన్య పరిచే కార్యక్రమం టిసాట్ విద్య ఛానల్ లో ఉదయం 11 నుండి 12 గంటల వరకు ప్రసారమౌతుంది. విద్యార్థినీ, విద్యార్థులు తమ సందేహాలుసమాధానాల కోసం 0402354 0326, 2354 0726 టోల్ ఫ్రీ నెం.1800 425, 4039 నెంబర్లకు కాల్ చేయాలి. టిసాట్ నెట్వర్క్ ఈ మేరకు సూచించింది.



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
26.02.2026 గురువారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



దేశంలో టాప్ 9 లీడర్ : ఎన్. చంద్రబాబు నాయుడు
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అనుభవజ్ఞుడైన నాయకుడు. అభివృద్ధి, ఐటీ రంగాల్లో తనదైన ముద్ర వేశారు.





# సెమీఫైనల్ రేసులో ఉత్కంఠ

బెర్త్ ఖాయం చేసుకున్న ఇంగ్లాండ్
మిగిలిన స్థానాలకు తీవ్ర పోటీ

2026 టోర్నీలో సూపర్ 8 దశ కీలక ఘట్టానికి చేరుకుంది. సెమీ ఫైనల్ బెర్త్ కోసం జట్ల మధ్య పోరు మరింత ఉత్కంఠభరితంగా మారింది. గ్రూప్ 2లో వరుస విజయాలతో తొలిసారిగా చివరి నాలుగులోకి ప్రవేశించింది. కెప్టెన్ నాయకత్వంలో ఇంగ్లాండ్, మరియు పై విజయాలు సాధించి నాకౌట్ దశను చేరుకుంది. ఇక మిగిలిన మూడు స్థానాల కోసం గట్టి పోటీ నెలకొంది.

**గ్రూప్-1లో క్లిష్ట సమీకరణాలు**

పరిస్థితి సవాళ్లతో నిండిపోయింది. తో జరిగిన మ్యాచ్‌లో భారీ పరాజయం భారత జట్టుపై ఒత్తిడిని పెంచింది. కెప్టెన్ సారథ్యంలో ఉన్న భారత్ మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో తప్పనిసరిగా విజయాలు సాధించాలి. మరో ఓటమి సెమీ ఫైనల్ ఆశలను ముగించే ప్రమాదం ఉంది. దక్షిణాఫ్రికా మెరుగైన నికర రన్‌రేట్‌తో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఇక కూడా భారీ విజయంతో పోటీలో బలంగా నిలిచింది. కు మాత్రం పరిస్థితి కఠినంగా మారింది.

**గ్రూప్-2లో మిగిలిన పోటీ**

ఇంగ్లాండ్ ఇప్పటికే అర్హత సాధించడంతో మిగిలిన స్థానానికి , పాకిస్తాన్, శ్రీలంక జట్ల మధ్య పోటీ నెలకొంది. వర్షం కారణంగా కీలక మ్యాచ్ రద్దు కావడం పాకిస్తాన్‌కు ప్రతికూలంగా మారింది. ఆ జట్టు మిగిలిన మ్యాచ్‌లో గెలవడమే కాకుండా ఇతర ఫలితాలపై ఆధారపడాల్సి ఉంది. న్యూజిలాండ్ మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో విజయాలు సాధిస్తే సెమీ ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోగలదు. శ్రీలంక కూడా గట్టి ప్రత్యర్థులపై గెలిస్తేనే అవకాశాలు సజీవంగా ఉంటాయి.

**కీలకంగా భారత్–వెస్టిండీస్ పోరు**

గ్రూప్ 1లో భారత్-వెస్టిండీస్ మధ్య జరగనున్న మ్యాచ్ కీలకంగా మారింది. ఆ మ్యాచ్ ఫలితం మొత్తం గ్రూప్ సమీకరణాలను ప్రభావితం చేయనుంది. మొత్తంగా చూస్తే, ఈసారి సెమీఫైనల్ రేసు చివరి మ్యాచ్ వరకు ఉత్కంఠ రేపేలా ఉంది.



# టీ20 ర్యాంకింగ్స్ విడుదల

- బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి అగ్రస్థానం యథాతథం
- ఏడు స్థానాలు ఎగబాకిన బుమ్రా

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజా టీ20 ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. ప్రపంచకప్ పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్న వేళ భారత ఆటగాళ్లు ర్యాంకింగ్స్‌లో తమ ప్రాభవాన్ని కొనసాగిస్తున్నారు. బౌలింగ్ విభాగంలో భారత స్పిన్నర్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. అఫ్ఘానిస్తాన్‌కు చెందిన రెండో స్థానంలో కొనసాగుతున్నారు. దక్షిణాఫ్రికా బౌలర్ గణనీయంగా మెరుగుపడి మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. ఇంగ్లాండ్ స్పిన్నర్ నాలుగో స్థానంలో ఉండగా, పాకిస్తాన్‌కు చెందిన ఐదో స్థానంలో నిలిచారు. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆరో స్థానాన్ని సంపాదించారు. వెస్టిండీస్ ఆటగాడు విశేష పురోగతితో ఏడో స్థానానికి చేరుకున్నారు. బంగ్లాదేశ్ పేసర్ తొమ్మిదో స్థానంలో ఉండగా, శ్రీలంక ఆల్‌రౌండర్ పదో స్థానంలో కొనసాగుతున్నారు.

**ఏడు స్థానాలు ఎగబాకిన బుమ్రా**

దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన భారత పేసర్ ఏడు స్థానాలు ఎగబాకి ఎనిమిదో ర్యాంక్‌ను సాధించారు. తాజా జాబితాలో స్పిన్ బౌలర్ల ప్రాబల్యం స్పష్టంగా కనిపిస్తోంది.

**బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ అగ్రస్థానం**

బ్యాటింగ్ విభాగంలో భారత ఓపెనర్ ప్రపంచ నంబర్ 1 టీ20 బ్యాటర్‌గా కొనసాగుతున్నారు. ఇంగ్లాండ్ ఆటగాడు రెండో స్థానంలో ఉన్నారు. పాకిస్తాన్‌కు చెందిన మూడో స్థానానికి ఎదిగారు. శ్రీలంక బ్యాటర్ నాలుగో స్థానంలో నిలిచారు. భారత వికెట్‌కీపర్ మూడు స్థానాలు మెరుగుపడి ఐదో స్థానాన్ని దక్కించుకున్నారు. ఆరో స్థానంలో కొనసాగుతుండగా, మూడు స్థానాలు కోల్పోయి ఏడో స్థానానికి చేరుకున్నారు. ప్రపంచకప్ పోటీలు కొనసాగుతున్న నేపథ్యంలో తదుపరి మ్యాచ్‌ల ఫలితాలపై ర్యాంకింగ్స్‌లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.



# టీమిండియాపై రవి శాస్త్రి సెటైర్లు

సూపర్ 8 తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓటమి పాలైన తర్వాత మాజీ కోచ్ రవి శాస్త్రి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఈ పరాజయం జట్టుకు మేలే చేసిందని, గెలుపుల సరళిలో వచ్చిన అతివిశ్వాసానికి ఇది చెక్ పెట్టిందని వ్యాఖ్యానించారు. మ్యాచ్‌లో బయటపడిన బలహీనతలను గుర్తించి వెంటనే సరిదిద్దకపోతే ముందున్న పోరు కఠినమవుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా వ్యూహాల్లో స్పష్టత, జట్టు కూర్పులో సమతౌల్యం అవసరమని సూచించారు. కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్ కలిసి తప్పిదాలను విశ్లేషించి ముందడుగు వేయాలని పేర్కొన్నారు. తదుపరి మ్యాచ్‌ల్లో పూర్తి ఫోకస్‌తో ఆడితేనే సెమీఫైనల్ ఆశలు నిలుస్తాయని శాస్త్రి స్పష్టం చేశారు.





# సిరీస్ న్యూజిలాండ్ సొంతం

జింబాబ్వే పర్యటనలో న్యూజిలాండ్ మహిళల జట్టు (వైట్ ఫెర్న్స్) వరుస విజయాలతో దూసుకుపోతోంది. రెండో వన్డేలో అన్ని విభాగాల్లో మెరుగైన ప్రదర్శన చేసి జింబాబ్వే మహిళల జట్టును ఓడించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే మహిళల జట్టు, కివీస్ బౌలర్ల కట్టుదిట్టమైన ప్రదర్శనకు తట్టుకోలేక 122 పరుగులకే పరిమితమైంది. ఫ్రాన్ జోనాస్ నాలుగు వికెట్లు తీసి మ్యాచ్ మలుపుతిప్పగా, రోజ్ మేరీ మెయిర్పతో పాటు ఇతర బౌలర్లు సమర్థంగా బంతులు వేసి ఒత్తిడి కొనసాగించారు. 123 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ మహిళల జట్టుకు సుజీ బేట్స్ హాఫ్ సెంచరీతో బలమైన ఆరంభం ఇచ్చింది. జార్జియా ప్లిమ్మర్ 41 పరుగులతో సహకరించడంతో కేవలం 16.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. ఈ విజయంతో వన్డే సిరీస్‌ను దక్కించుకున్న న్యూజిలాండ్ మహిళల జట్టు, రాబోయే టీ20 సిరీస్‌లో నూ ఫేవరెట్‌గా నిలిచింది.



# జింబాబ్వేను తక్కువ అంచనా వేయొద్దు

- కృష్ణమాచారి శ్రీకాంత్ హెచ్చరిక

టీ20 ప్రపంచకప్ 2026లో చెన్నై వేదికగా జరిగే భారత్-జింబాబ్వే సూపర్ 8 మ్యాచ్‌కు ముందు మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడిన ఆయన, జింబాబ్వేను సాధారణ జట్టుగా చూడటం పెద్ద తప్పిదమవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత ఫామ్‌ను పరిశీలిస్తే వెస్టిండీస్ కంటే జింబాబ్వేనే భారత్‌కు కఠిన ప్రత్యర్థిగా మారొచ్చని అభిప్రాయపడ్డారు. ఈ టోర్నీలో జింబాబ్వే ఆశ్చర్యకర ప్రదర్శనతో ముందుకు సాగుతోంది. గ్రూప్ దశలో ఆస్ట్రేలియా, శ్రీలంక వంటి జట్లపై విజయాలు సాధించి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంది. ముఖ్యంగా స్పిన్ విభాగంలో సికందర్ రజా ప్రభావం చూపగలడని శ్రీకాంత్ విశ్లేషించారు. చెన్నై పిచ్ పరిస్థితులు కూడా వారికి అనుకూలంగా మారే అవకాశం ఉందని సూచించారు. ఇక దక్షిణాఫ్రికాతో భారీ ఓటమి తర్వాత భారత్ నెట్ రన్ రేట్ దెబ్బతింది. సెమీఫైనల్ ఆశలు నిలబెట్టుకోవాలంటే కేవలం గెలుపు సరిపోదని, గట్టి మార్జిన్ అవసరమని వ్యాఖ్యానించారు. దక్షిణాఫ్రికా-వెస్టిండీస్ మ్యాచ్ ఫలితంపై కూడా సమీకరణాలు ఆధారపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్లకు ఈ మ్యాచ్ వ్యూహాత్మక పరీక్షగా మారనుందని పేర్కొన్నారు. ఆఫ్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో కనిపిస్తున్న బలహీనతలను సరిదిద్దకపోతే చెన్నైలో ఇబ్బందులు తప్పవని శ్రీకాంత్ హెచ్చరించారు.

# అయేషా కేసులో శిఖర్ ధావన్‌కు ఊరట..

- రూ.5.7 కోట్లు తిరిగి చెల్లించాలని ఆదేశం



టీమిండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్కు ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు కీలక ఉపశమనం కల్పించింది. మాజీ భార్య అయేషా ముఖర్జీతో కొనసాగుతున్న ఆస్తి వివాదంలో ధావన్ పక్షాన తీర్పు వెలువడింది. ఆస్ట్రేలియాలో జరిగిన ఆస్తి సెటిల్‌మెంట్‌కు సంబంధించిన రూ.5.7 కోట్లను తిరిగి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. సెటిల్‌మెంట్ పత్రాలపై సంతకాలు పొందేందుకు బెదిరింపులు, మోసపూరిత పద్ధతులు అనుసరించారని కోర్టు గమనించింది. అందువల్ల ఆ ఒప్పంద పత్రాలు చెల్లవని స్పష్టం చేసింది. కేసు దాఖలు చేసిన తేదీ నుంచి మొత్తంపై వార్షిక 9 శాతం వడ్డీతో చెల్లించాలని కూడా ఆదేశించింది. అదేవిధంగా ఆస్ట్రేలియా కోర్టుల ఆదేశాలు భారతీయ వివాహ చట్టాలకు అనుగుణంగా లేవని కోర్టు పేర్కొంది. తప్పుడు ఆరోపణలు చేస్తానని, కెరీర్‌ను దెబ్బతీస్తానని బెదిరింపుల నేపథ్యంలో ధావన్ కొన్ని ఆస్తులను ఆమె పేరుపై లేదా సంయుక్త పేర్లపై నమోదు చేయాల్సి వచ్చిందని తీర్పులో పేర్కొంది. శిఖర్ ధావన్, అయేషా ముఖర్జీ 2021లో విడిపోయారు. 2023లో విడాకులు మంజూరయ్యాయి. కుమారుడు జోరావర్ విషయమై ధావన్ మానసిక వేదన అనుభవించారని గతంలో కోర్టు వ్యాఖ్యానించింది. కాగా, ధావన్ ఇటీవల సోఫీ షైన్ను వివాహం చేసుకున్నారు.

# రంజీ ట్రోఫీ ఫైనల్‌లో ఉద్రిక్తత..

- ప్రత్యర్థి ఆటగాడి మీదకు దూసుకెళ్లిన పారస్ డోగ్రా


హుబ్లీ వేదికగా జరుగుతున్న 202526 ఫైనల్‌లో జమ్మూ కశ్మీర్-కర్ణాటక జట్ల మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జమ్మూ కశ్మీర్ కెప్టెన్ , కర్ణాటక ఆటగాడు తో వాగ్వాదం అనంతరం అతని వైపు దూసుకెళ్లడం కలకలం రేపింది. జమ్మూ కశ్మీర్ ఇన్నింగ్స్ 101వ ఓవర్‌లో బౌండరీ తర్వాత మాటామాటా చెలరేగింది. ఫార్వర్డ్ షార్ట్ లెగ్ వద్ద ఉన్న అనీష్‌తో ఘర్షణ పెరగడంతో డోగ్రా సహనం కోల్పోయి తలతో ఢీకొట్టినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దీంతో మైదానంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై కర్ణాటక సీనియర్ ఆటగాడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కూడా మధ్యలో వచ్చి పరిస్థితిని శాంతింపజేయడానికి ప్రయత్నించారు. కర్ణాటక కెప్టెన్ అంపైర్లకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అనంతరం డోగ్రా క్షమాపణలు చెప్పినా, అనీష్ వాటిని అంగీకరించలేదని తెలుస్తోంది. ఆట పరంగా జమ్మూ కశ్మీర్ పటిష్ట స్థితిలో ఉంది. ఓపెనర్ శుభమ్ పుండిర్ శతకంతో రాణించగా, డోగ్రా అర్ధశతకంతో క్రీజులో కొనసాగుతున్నాడు. కర్ణాటక తరపున కీలక వికెట్లు సాధించారు. ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో జరిగిన ఈ ఘటనపై అధికారుల నుంచి చర్యలు వచ్చే అవకాశం ఉంది.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
26.02.2026 గురువారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



# తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో శర్వా పాన్ ఇండియా మూవీ



ఫ్యామిలీ కథలతో గుర్తింపు పొందిన శర్వానంద్ ఈసారి పూర్తి మాస్ అవతారంలో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 'భోగి' పేరుతో రూపొందుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాకు సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. శర్వానంద్ కెరీర్‌లో ఇదే తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడం విశేషం. 1960ల కాలంలో ఉత్తర తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా కథను మలుస్తున్నట్లు సమాచారం. సినిమాలో శర్వానంద్ 'గంగ' అనే పాత్రలో రగ్గడ్ లుక్‌లో కనిపించనున్నారు. మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ డ్రామా కలగలిపిన కథగా ఇది ఉండనుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఆగస్టు 28, 2026న ఐదు భాషల్లో విడుదలకు సిద్ధమవుతోంది. పోస్టర్ విడుదలతోనే సినిమాపై అంచనాలు పెరిగాయి.

# కోలీవుడ్ వైపు వైష్ణవి చైతన్య అడుగులు?



తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా తెరకెక్కిన 'బేబి' సినిమాతో భారీ గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ప్రస్తుతం వరుస అవకాశాలతో దూసుకెళ్తోంది. అదే హీరోతో మరో ప్రాజెక్ట్‌లో నటిస్తూ బిజీగా ఉన్న ఈ యువనటి, ఇప్పుడు తమిళ చిత్రసీమలో కూడా అడుగుపెట్టబోతుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, కోలీవుడ్‌లో ప్రముఖ సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా రూపొందనున్న కొత్త చిత్రంలో వైష్ణవి చైతన్యను హీరోయిన్‌గా ఎంపిక చేసే ఆలోచనలో ఉన్నారట. ఈ వార్తలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గతంలో ఆమె అజిత్ కుమార్ నటించిన 'వలిమై'లో చిన్న పాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే అది కేవలం కామియో మాత్రమే. ఇప్పుడు లీడ్ హీరోయిన్‌గా అవకాశం దక్కితే, తమిళంలో ఆమెకు ఇదే తొలి పూర్తి స్థాయి చిత్రం అవుతుంది. 'బేబి' విజయంతో యూత్‌లో మంచి ఫ్యాన్‌బేస్ సంపాదించిన వైష్ణవి, కథలకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించాలనే లక్ష్యంతో ముందుకె

# పూనమ్ మళ్లీ అతడినే టార్గెట్ చేసిందా?



నటి పూనమ్ కౌర్ మరోసారి సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలతో చర్చనీయాంశమైంది. ఎవరిపేరూ ప్రస్తావించకపోయినా, ఆమె ట్వీట్ పవన్ కళ్యాణ్ను ఉద్దేశించిందేనని నెటిజన్లు భావిస్తున్నారు. హిందూ సంప్రదాయాలను కేవలం ప్రదర్శన కోసమే అనుసరిస్తూ, వ్యక్తిగత జీవితంలో వేరే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆమె విమర్శించింది. 'మతమార్పిడి రాయబారులు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. దీనిపై సోషల్ మీడియాలో భిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. పవన్ అభిమానులు ఆమె వ్యాఖ్యలను ఖండిస్తుండగా, కొందరు మాత్రం ఆమె ప్రశ్నలను సమర్థిస్తున్నారు.

# అలా చేయకపోతే ఏమీ మిగలదు : తమన్నా



నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. ''నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశం చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు'' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే 15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.

# 'ది ప్యారడైజ్' ఫీవర్.. 41 నిమిషాల్లోనే లక్ష లైక్స్



నాచురల్ స్టార్ ప్రస్తుతం దర్శకుడు తో కలిసి 'ది ప్యారడైజ్' చిత్రంలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రీ-లుక్ వీడియో సినిమాపై భారీ ఆసక్తిని రేకెత్తించింది. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన విజయంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో 'ఆయా షేర్' పేరుతో మొదటి లిరికల్ సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. పాటకు అనూహ్య స్పందన లభించింది. విడుదలైన కేవలం 41 నిమిషాల్లోనే ఈ లిరికల్ వీడియోకు 1 లక్ష లైక్స్ రావడం విశేషం. మీడియం రేంజ్ హీరోల చిత్రాల్లో ఇంత వేగంగా ఈ స్థాయి లైక్స్ సాధించిన పాటగా ఇది రికార్డు సృష్టించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆగస్టు 21న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# యూట్యూబర్ అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు




విశాఖకు చెందిన యూట్యూబర్ అన్వేష్‌పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. గత ఏడాది నమోదైన కేసు విచారణలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సోషల్‌మీడియాలో ఆయన విడుదల చేసిన వీడియో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని ఆరోపిస్తూ కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం అన్వేష్ విదేశాల్లో ఉంటూ తన యూట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తున్నట్లు సమాచారం. విచారణకు హాజరుకాకపోవడంతోనే ముందస్తు జాగ్రత్త చర్యగా లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. కేసు తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

# విజయ్–రష్మిక ల పెళ్లికి ప్రధాని శుభాకాంక్షలు

టాలీవుడ్‌లో ప్రాచుర్యం పొందిన జంట విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న మరికొన్ని గంటల్లో వివాహబంధంతో ఒక్కటయ్యేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ కార్యాలయం నుంచి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు అందడం విశేషంగా మారింది. విజయ్ దేవరకొండ తల్లిదండ్రులు పంపిన వివాహ ఆహ్వాన పత్రికకు స్పందించిన ప్రధాని, కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్న ఈ జంటకు ఆశీర్వచనాలు తెలియజేశారు. "సప్తపది స్ఫూర్తితో వేస్తున్న ఏడడుగులు జీవితాంతం స్నేహం, పరస్పర గౌరవానికి నాంది కావాలి. రాబోయే కాలమంతా ఐక్యంగా, ఆనందంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాను" అని తన సందేశంలో పేర్కొన్నారు. ఇరువురు కుటుంబ సభ్యులకు కూడా ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ఈ శుభాకాంక్షల లేఖ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాల ద్వారా ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ జంట, ఈ నెల 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ లో వివాహ వేడుక జరుపుకోనున్నారు. అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లో విందు కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అభిమానుల్లో ఈ పెళ్లి వేడుకపై భారీ ఆసక్తి నెలకొంది.





Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad-500013.
Published at H. No. 6-3-569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad-500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email: mudradaily@gmail.com